ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
24.7.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 49 | పేజీలు : 20 Pages : 20 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




9119949944
7897222788 - 7897222789

## నక్షా లేని గ్రామాలకు తుదిరూపు



- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
- 413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బీఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జూలై 23:** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్,

మిగతా 2 లో

## ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

- ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో పొన్నం

02




### బీసీ రిజర్వేషన్ బిల్లుపై
# కేంద్రం తాత్సారం

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు

- వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూలై 23:** తెలంగాణ ప్రభుత్వం పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియపై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్‌గా నిలిచిందో

మిగతా 2 లో




## భారీ ఉగ్రకుట్ర భగ్నం

### నలుగురు ఆల్‌ఖైదా ఉగ్రవాదుల అరెస్ట్

అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్‌కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు.


04



## రానాకు మరోమారు నోటీసులు

- ఆగస్ట్ 11న హాజరు కావాలని ఆదేశం

02



02

- తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం చేస్తోంది
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- రేవంత్ రెడ్డి

## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

బిజెపికి చిత్తశుద్ది ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు.

## పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

### సీఎం రేవంత్ సంకల్పం ఇదే

సచివాలయంలో ఫిక్కీ, సీఐఐ తదితర సంస్థలతో శ్రీధర్ బాబు



03

తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి.. ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



## ములుగు జిల్లాలో భారీ వర్షాలు

- బొగత జలపాతం పరవళ్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం, బుధవారం భారీ వర్షం కురిసింది. ములుగు జిల్లా వెంకటాపురం(నూగూరు), వాజేడు, ఏటూరునాగారం మండలాల్లో జోరు వాన కురిసింది. రాష్ట్రం లోనే అత్యధికంగా వెంకటాపురం మండలంలో 25. 8సెంటీ మీటర్ల వర్షం కురిసింది. ములుగు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

03



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం 02

## విచారణ పేరుతో వేధిస్తున్నారు

- తెలంగాణ సిట్‌పై సుప్రీంలో ప్రభాకర్ రావు పిటిషన్

02



## పాపం 'భర్తలు'! (.......గజగజ )

### భయం గుప్పెట్లో 'భర్తలు'

- ఒకప్పుడు 'భార్యలు' భర్తల చేతిలో బలయ్యేవారు
- ఇప్పుడు 'ట్రెండ్' మారి 'రింగ్ రివర్స్'
- భార్యల చేతిలో భర్తలు ఖతం
- 'అక్రమ సంబంధాల'దే ప్రధానపాత్ర
- 'డబ్బు ఆశ వల్లే అక్రమ సంబంధాల' వైపు మొగ్గు




05

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
2 కరీంనగర్ గురువారం 24 జూలై 2025

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై తాత్సారం

మొదటి పేజీ తరువాయి

వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్‌షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం.



క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# నటుడు రానాకు ఈడీ మరోమారు నోటీసులు

## ఆగస్ట్ 11న హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, జూలై 23:** ఈడీ రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీ నటులు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీ-సులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు-చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా.. మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

# భారీగా డ్రగ్స్ పట్టివేత

## మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం

## హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, జూలై 23:** హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

## పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం

**న్యూఢిల్లీ, జూలై 23:** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.


# విచారణ పేరుతో వేధిస్తున్నారు

## తెలంగాణ సిట్‌పై సుప్రీంలో ప్రభాకర్ రావు పిటిషన్



**హైదరాబాద్, జూలై 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మరోసారి సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. విచారణ పేరుతో తరుచూ పోలీస్ స్టేషన్‌కు పిలుస్తున్నారని వాపోయారు. ఆగస్టు 4వ తేదీన ప్రభాకర్ రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు-సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ చేయకుండా ప్రభాకర్ రావుకు కల్పించిన వెసులుబాటును కొట్టేయాలని ఇప్పటికే సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్.. ఈ కేసు నమోదు కాగానే విదేశాలకు పారిపోయాడు. పోలీసులు ఒత్తిడి, అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు రక్షణ కల్పించడంతో తిరిగి హైదరాబాద్ వచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు అవుతున్నారు. ఇప్పటికే సిట్ అధికారులు ప్రభాకర్ రావును పలుమార్లు విచారించారు.

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి



**న్యూఢిల్లీ, జూలై 23:** బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటున్నారు.. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రులు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి.. తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.



# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

మొదటి పేజీ తరువాయి

రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

## 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూలై 23:** 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలు నిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు.



మహాలక్ష్మి పథకం పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025
కరీంనగర్
3

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు
- కేసీఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు
- కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్, జూలై 23 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు. అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టుకుని చూసుకుంటాం' అన్నారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి రూ.40 వేలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు 5లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు- వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు-వేసే -టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్‌ను నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# ములుగు జిల్లాలో భారీ వర్షాలు

## బొగత జలపాతం పరవళ్లు





**ములుగు,జూలై 23 :** ములుగు జిల్లాలో భారీగా వర్షాలుకురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగుతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాజేడులో కుండపోత వర్షాలతో బొగత జలపాతం పరవళ్లు తొక్కుతోంది. ఈ నేపథ్యంలో పర్యటకుల భద్రత దృష్ట్యా ఈ జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేయాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ నెల 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఈ జలపాతం మూసిఉంటుందని ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఇప్పటికే అప్రమత్తమైన అధికారులు.. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. సందర్శకులను అనుమతించడంలేదు. మరోవైపు, ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాలను సైతం శాశ్వతంగా మూసివేస్తున్నట్లు-ప్రకటించారు. పర్యటకులను ఆయా జలపాతాల వద్దకు అనుమతించబోమని తెలిపారు. ఎవరైనా తమ సూచలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని, పోలీసు కేసు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

# బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

## టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్, జూలై 23:** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు వ్యతిరేకమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు బిఆర్ఎస్ మోకాలడ్డుతోందని విమర్శించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తాము పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు భాజపా ససేమిరా అంటోందని.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చడం ఎందుకు సాధ్యం కాదన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీలో భాజపా ఎమ్మెల్యేలు ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. బిల్లు ప్రతిపాదన దిల్లీకి చేరేసరికి ఎందుకు మాట మారుస్తున్నారో చెప్పాలన్నారు. భాజపా జాతీయ నాయకత్వం.. తమ అభిప్రాయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నోటితో పలికిస్తూ పలాయనం చిత్తగిస్తోంది. బీసీ బిల్లు కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేస్తాం. ఈ నెల 25న జరగనున్న ఓబీసీల సదస్సులో రాహుల్ గాంధీ బీసీ గొంతు-కై- నిలవబ-ోతున్నారు. బీసీ వ్యతిరేక పార్టీలైన భాజపా, భారత రాష్ట్ర సమితి నుంచి బీసీలంతా బయటకు రావాలని మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

# నైట్ పార్క్ చేసిన బస్సు దగ్ధం

**మిర్యాలగూడ, జూలై 23 :** పార్కింగ్‌లో ఉన్న నైట్‌హాల్ట్ ఆర్టీసీ బస్సుకు కొందరు దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్ధరాత్రి చోటు- చేసుకుంది. మిర్యాలగూడ డిపోనకు చెందిన బస్సును రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో పార్కింగ్ చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు బస్సు వెనుకవైపు నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్, కండక్టర్.. పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించడంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం టైర్లతో సహా పూర్తిగా దగ్ధమైంది. నిప్పుపెట్టిన ఆకతాయిల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఎవరు ఈ పనిచేశారన్నది పోలీసులు ఆరా తీస్తున్నారు.

# మురికివాడ పిల్లలకు ఉత్తమ విద్య

## ఫతేనగర్‌లో ఉద్భవ్ పాఠశాల ప్రారంభం



**హైదరాబాద్, జూలై 23:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, అహ్మదాబాద్ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం హైదరాబాద్ ఫతేనగర్ పరిధిలోని శాస్త్రి నగర్లో ఉద్భవ్ పాఠశాలను చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్ బుధవారం ప్రారంభించారు. ప్రతిష్టాత్మకమైన మేనేజ్మెంట్ కళాశాలలో ఒకటైన ఐఐఎం అహ్మదాబాద్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్వి రమ-ణమూర్తి, షణ్ముఖ, హరీష్ కుమార్, సీతారాం, శ్రీహర్ష బోర్డు ట్రస్టీలుగా ఈ ఉద్భవ్ పాఠశాలను ప్రారంభించారు. మురికివాడ ప్రాంతాల కు చెందిన బాల బాలికలకు విద్యను అందించాలని సదుద్దేశంతో ఈ పాఠశాల ద్వారా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను భోధించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ.... పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేందుకు నెలకొల్పిన ఈ పాఠశాల విజయవంతంగా కొనసాగాలని అభిలాషించారు. ప్రజలకు అందించే ఉత్తమ సేవ విద్య అని అభివర్ణించారు. డిజిపి జితేందర్ మాట్లాడుతూ.. విద్యను అభ్యసించడానికి పేద గొప్ప తేడాను ఉండవని అందరిలోనూ ప్రతిభ ఉంటుందన్నారు. పురాణాలలో చెప్పినట్లు హనుమంతుని బలం తనకు తెలియనట్టుగా.. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ను ఉపాధ్యాయులు కనుగొని వారిని సరైన మార్గంలో నడిపించినట్లయితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించవచ్చు అన్నారు. పేద విద్యార్థుల కోసం ఐఐఎంఏ పూర్వ విద్యార్థుల సంఘం నెలకొల్పిన ఉద్భవ పాఠశాల పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపుతుందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు ఆర్ రవి కుమార్ మాట్లాడుతూ.. కొత్త ఫతేనగర్ క్యాంపస్ రసూల్‌పురా మరియు ఫతేనగర్ మురికివాడ ప్రాంతాల పిల్లలకు ఆశాకిరణంగా నిలుస్తుందనీ అభిప్రాయ పడ్డారు. ఫండ్ రైజింగ్ కమిటీ చైర్మన్ టి. మురళీధరన్ ఉద్భవ్ పాఠశాలల విశిష్టతను తెలియజేశారు. ఉన్నత విద్య మరియు అర్ధవంతమైన కెరీర్‌లను అందిస్తున్నాయన్నారు .కాగా, గతంలో నెలకొల్పిన ఉద్భవ పాఠశాలతో కలిపి ప్రస్తుతం1,086 మంది విద్యార్థులు , 55 మంది ఉపాధ్యాయులు , 3 ప్రధానోపాధ్యాయులు , 11 మంది సహాయక సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఫతేనగర్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కోరమండల్, ఈ వై, సిగ్నోడ్, ఆర్బిఎల్ బ్యాంక్, నా కూడా కెమికల్స్ ప్రతినిధులతో పాటు- శాంత కుమారి, వీరేశ్వర్, రంగా కోట, తిరుమల రావు లను చీఫ్ సెక్రటరీ, డిజిపిలు సన్మానించారు.

# పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

## అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి

## ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య



**న్యూఢిల్లీ, జూలై 23:** పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చొని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయిరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

## సీఎం రేవంత్ సంకల్పం ఇదే

## ఫిక్కీ, సీఐఐ తదితర సంస్థలతో శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జూలై 23 :** తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి... ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్‌ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టు-బడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటు-న్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటు-న్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ-, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
4 కరీంనగర్ గురువారం 24 జూలై 2025

# ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

- బీఏసీలో అంగీకరించిన ప్రభుత్వం




**న్యూఢిల్లీ, జూలై 23:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది.



# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

సంపాదకీయం

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్వలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.



# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

## మూడో రోజూ ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ, జూలై 23:** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీ-య జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట ఛైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- ఛైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

## వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం.. మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జూలై 23:** భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.



# కంచగచ్చిబౌలి భూములపై తదుపరి విచారణ 13కు వాయిదా

**న్యూఢిల్లీ,జూలై23:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై రి÷-లపై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు- తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు-కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.


# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన బలగాలు

## నలుగురు ఆల్‌ఖైదా ఉగ్రవాదుల అరెస్ట్



**అహ్మదాబాద్, జూలై 23:** భారత్‌లో భారీ ఉగ్రకుట్రను గుజరాత్ యాంటీ టెర్రర్ స్క్వాడ్ బుధవారం నాడు భగ్నం చేసింది. అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు చెందిన నలుగురు టెర్రరిస్టులను అరెస్టు చేసింది. వీరిలో ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నొయిడాలో, మరో ఇద్దరిని గుజరాత్‌లోని అహ్మదాబాద్, మోడాసాలో అరెస్టు చేసింది. అరెస్టు చేసిన ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సైఫుల్ ఖురేషి, జీషన్ అలీగా గుర్తించారు. వీరంతా 20-25 ఏళ్ల లోపు వారేనని, దేశంలో భారీ కుట్రలకు వీరు ప్లాన్ చేశారని గుజరాత్ పోలీసులు తెలిపారు. వీరు సోషల్ మీడియాలో ఒకరితో ఒకరు సంబంధాలు నెరపుతున్నట్టు- గుర్తించామని, తదుపరి విచారణ జరుపుతున్నామని తెలిపారు. కాగా, ఢిల్లీ పోలీసులు సైతం గతేడాది ఆగస్టులో అల్‌ఖైధా అనుబంధ టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 14 మందిని అరెస్టు చేశారు. వీరికి వివిధ రకాల ఆయుధాల వాడకంలో శిక్షణ ఇచ్చినట్టు గుర్తించారు.

# శ్రీశైలంలో వైభవంగా ఆరుద్రోత్సవం



**శ్రీశైలం, జూలై23 :** శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రో త్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవం గా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈవో శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

**శ్రీశైలం,జూలై 23 :** ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు-, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు- నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ-ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతోపాటు- ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025
కరీంనగర్







































# పాపం 'భర్తలు'!

(.......గజగజ )

## భయం గుప్పెట్లో 'భర్తలు'

- ఒకప్పుడు 'భార్యలు' భర్తల చేతిలో బలయ్యేవారు
- ఇప్పుడు 'ట్రెండ్' మారి 'రింగ్ రివర్స్'
- భార్యల చేతిలో భర్తలు ఖతం
- 'అక్రమ సంబంధాల'దే ప్రధానపాత్ర
- 'డబ్బు ఆశ వల్లే అక్రమ సంబంధాల' వైపు మొగ్గు

నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

"అంతేగా.. అంతేగా".. అనే 'కామెడీ' పండించిన నానుడే నిజం కానుందా? 'భర్త సామ్రాజ్యపు' కోట గోడలకు ఇక బీటలు వారుతున్నట్టేనా? 'కొంగుచాటు కృష్ణుడు'.. హ్యాపీగా బతకాలంటే 'నికృష్టపు మొగుడి'గా పడుండాల్సిన పరిస్థితులు వచ్చినట్టేనా!? లేక 'నేను మగాడ్ని.. మొగుడ్ని'.. అని విర్రవీగితే భార్య చేతిలో 'ఖతమై'.. తనింటికే 'పార్శిల్ రూపంలో డోర్ డెలివరీ' కావడమో.. ఇంట్లోనే 'టైల్స్' కింద పాతిపెట్టబడటమో.. 'సాంబారులో విషం' తినబడడమో.. కుక్కర్లో ఉడకడమో.. ఫ్రిజ్‌లో ముక్కలై 'చల్లగా' సేదదీరడమో.. 'మగతనపు' ఆనవాళ్లు కత్తిరించుకోబడటమో.. కంటిరెప్పలకు 'ఫెవీక్విక్' అంటించుకోబడటమో.. ప్రియుడి మోజులో పడ్డ ఇంటావిడ చేతిలో 'ముక్కులో దూది' పెట్టించుకోవడమో.. మెడకత్తిరించుకోవడమో.. హనీమూన్ పేరిటనో.. శోభనపు గదిలోనో.. చివరాఖరికి 'సెల్ఫీ' పేరిట నదిలోకి తోసివేయబడడమో.. జరిగి 'కడతేరిపోవడమో..' లాంటి 'చిత్ర-విచిత్ర హింస'లకు గుర్రై 'భర్త' అనేవాడు 'ఉచితం'గా కడతేరి'పోతున్నడు.! ఒకవేళ 'అదృష్టవశాత్తు' బతికిపోతే.. ఏదో జస్ట్.. 'నామ్ కే వ్రాస్తే'గా ఉండి'పోయే' విపత్కర పరిస్థితులు వచ్చాయని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదు.. "దేశవ్యాప్తంగా ఇవాళ్టి రోజు వరకు భర్తలపై జరుగుతున్న భార్యల ఆగడాల సంఘటనలు సరిగ్గా లెక్కిస్తే 'గిన్నిస్ బుక్' లో రికార్డులు నమోదు అవుతాయేమోన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

'అఫ్ కోర్స్' గతంలో భార్యలపై జరిగిన దాడులు.. అఘాయిత్యాలను ఒక లిస్ట్ గా రాయాలని తలపెడితే 'ఆ-గిన్నీస్ బుక్' కూడా సరిపోదేమో? సోషల్ మీడియా లేని రోజులు కాబట్టి 'మగాడు-మహారాజు'లా బతికేశాడు. కానీ, ఇప్పుడు.! 'రింగ్ రివర్స్' అయ్యింది! 'లేచింది మహిళా లోకం.. దద్దరిల్లుతోంది పురుష ప్రపంచం..' అని అన్నీ మూసుకుని పాడుకోవాల్సిన రోజులొచ్చాయి.!!







## భయం గుప్పెట్లో 'భర్తలు'

భర్తలపై భార్యల దాడులు అనేవి ఇటీవలి కాలంలో పెరుగుతున్న 'ప్రధాన సమస్య'.! ఈ దాడులు వివిధ రూపాల్లో ఉంటున్నాయి. అవి భౌతిక దాడులు.. మానసిక వేధింపులు.. ఆర్థికపరమైన ఇబ్బందులు పెట్టడం వంటివి ఉంటున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి చట్టపరమైన మార్గాలు.. కౌన్సెలింగ్.. నిజానికి ఇద్దరు భాగస్వాముల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు పెంపొందించుకోవడం వంటివి అవసరం. భర్తలపై భార్యల దాడులకు కారణాలు ముఖ్యంగా కుటుంబ కలహాలనే చెప్పొచ్చు. కుటుంబ కలహాలు.. వ్యక్తిత్వాల మధ్య అభిప్రాయ భేదాలు.. ఆర్థిక సమస్యలు.. లేదా అసూయ వంటి కారణాల వల్ల కూడా ఈ దాడులు జరిగే అవకాశం ఉంది. మరో ముఖ్యమైన విషయం మానసిక సమస్యలు కూడా కీలకపాత్ర పోషిస్తుంది. భార్యకు మానసిక సమస్యలు ఉంటే.. అది దాడులకు దారి తీయవచ్చని మానసిక వైద్యులు చెబుతున్నారు. ఇటీవల అన్నింటికన్నా ప్రధానపాత్ర వహిస్తున్నాయి.

## అక్రమ సంబంధాలు.!

భర్తకు వేరే మహిళతో సంబంధం ఉందనే అనుమానం లేదా నిజంగా ఉంటే, అది దాడులకు దారి తీస్తున్నాయి.ఆర్థిక ఇబ్బందులు కూడా గృహ హింసకు దారితీస్తున్నాయని పేర్కొంటున్నారు. అసమానత్వం కూడా స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు.. గృహ హింసకు దారితీస్తున్నాయి. అయితే దాడులు జరిగినప్పుడు బాధితులు కొన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో భాగంగా పోలీసులకు ఫిర్యాదు చేసుకోవాలని పోలీసు అధికారులు చెబుతున్నారు. భర్త లేదా కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడితే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని.. చట్టపరమైన సహాయం కోరాలంటున్నారు. స్త్రీలపై గృహ హింస చట్టం కింద న్యాయ సహాయం కూడా పొందవచ్చని పేర్కొంటున్నారు. ఒకవేళ మానసిక సమస్యలు ఉంటే, కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిదంటున్నారు. దాడులు జరిగే అవకాశం ఉంటే, మహిళా సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందవచ్చని వివరిస్తున్నారు. భార్యలు భర్తలపై దాడులు చేయడం కూడా నేరమే. కాబట్టి, ఇద్దరు భాగస్వాములు కలిసి సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని, సమస్య తీవ్రంగా ఉంటే, చట్టపరమైన సహాయం తీసుకోవడం మంచిదని పోలీసులు అభిప్రాయపడుతున్నారు.

## 5 ఏళ్లలో 795 మంది భర్తల హతం.?

దేశవ్యాప్తంగా భర్తల మరణాలు చోటు చేసుకున్న నేపథ్యంలో జాతీయ నేర రికార్డుల ప్రకారం.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం భర్తల మరణాల్లో మొదటి స్థానంలో ఉంది. 2020లో ఇక్కడ 45 మంది భర్తలు చనిపోయారు. 2021లో ఈ సంఖ్య 52కు చేరుకుంది. 2022లో 60కి చేరింది. 2023లో 55కు, 2024లో 62కు పెరిగింది. బీహార్ రాష్ట్రంలో 2020లో 30మంది, 2021లో 35మంది, 2022లో 40మంది, 2023లో 39మంది, 2024లో 42 మంది భర్తలు హతమయ్యారు. రాజస్థాన్ రాష్ట్రంలో 2020లో 20మంది, 2021లో 25మంది, 2022లో 28మంది, 2023లో 30మంది, 2024లో 35 మంది భర్తలు హతమయ్యారు. మహారాష్ట్రలో 2020లో 15మంది, 2021లో 18మంది, 2022లో 20మంది, 2023లో 22మంది, 2024లో 25 మంది భర్తలు హతమయ్యారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 2020లో 12 మంది, 2021లో 15 మంది, 2022లో 18 మంది, 2023లో 20 మంది, 2024లో 22 మంది.. ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా 2025 జూలై 23 నాటికి 38 మంది భర్తలు భార్యల చేతిలో హతమయ్యారని ఆయా చోట్ల 'పోలీసు స్టేషన్'లలో 'రికార్డైన' వివరాల ప్రకారం ఇవీ లెక్కలు అంటున్నారు.! పొద్దున్నుంచి పడుకునే వరకు 'సోషల్ మీడియా'



ఓపెన్ చేస్తే చాలు దేశవ్యాప్తంగా ఏదోచోట 'భార్య చేతిలో భర్త హత్య' అన్న హెడ్డింగ్ తో ఓ సంక్షిప్త వార్తా కథనం కనిపిస్తుండడంతో సగటు భర్త 'గజ్జుమనే' భయానక వాతావరణం సంతరించుకుంది. 'అరచేతి'లో ప్రపంచం కనిపించడమేమో గానీ.. తాను ఏ దురదృష్టక్షణాల్లో .. ఎలాంటి పద్ధతుల్లో ఖతమై'పోతానో'నని 'అరచేతిలో ప్రాణం' పట్టుకుని కాస్త 'పరేషాన్'లో ఉంటున్నాడని చెప్పదు.! ఎనీ హౌ.. భద్రం.. బీ కేర్ ఫుల్ భర్తలూ..!!

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కోరుట్లలో ఫేక్ సర్టిఫికెట్ల దందా!

- తయారు చేస్తున్న 'ఆన్ లైన్ సెంటర్'పై పోలీసుల దాడి
- 106 'నకిలీ సర్టిఫికెట్'ల పట్టివేత
- 'మంత్ర' నిర్వాహకుడి అరెస్ట్




**నేటి సాక్షి, కోరుట్ల (రాఘవరపు సర్వయ్య):** పక్కా సమాచారం అందుకున్న కోరుట్ల పోలీసులకు ఆశ్చర్యకరమైన 'దందా' ఒకటి వెలుగులోకొచ్చింది.! కోరుట్ల పట్టణంలోని పోచమ్మ వాడలో నిర్వహిస్తున్న 'మంత్ర' అనే 'ఆన్ లైన్ సెంటర్'పై సీసీఎస్ పోలీసులు.. లోకల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి తనిఖీలు చేపట్టారు. దీంతో పోలీసులకు ఆ ఆన్ లైన్ సెంటర్ నిర్వాహకుడైన 'రుద్ర వేణుగోపాల్' అనే వ్యక్తి వివిధ రకాల 'నకిలీ సర్టిఫికెట్'లను తయారు చేస్తున్నట్లు గుర్తించి విస్తుపోయారు. ఆసక్తి కలిగిస్తున్న ఈ 'నకిలీ సర్టిఫికెట్'ల దందాకు సంబంధించిన కేసు వివరాల్లోకి వెలితే.. కోరుట్ల పట్టణానికి చెందిన రుద్ర వేణుగోపాల్ పోచమ్మవాడలో 'మంత్ర' అనే ఆన్ లైన్ సెంటర్ నడిపిస్తున్నారు. రెండు సంవత్సరాల నుండి కంప్యూటర్ లో 'ఫోటోషాప్' ద్వారా దొంగ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీటెక్ వెంమోలు, నకిలీ డెత్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అవసరం ఉన్నవారికి వాటిని అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. మేరకు బుధవారం కోరుట్ల పోలీసులు.. జగిత్యాల సీసీఎస్ పోలీస్ లు సంయుక్తంగా మంత్ర ఆన్‌లైన్ సెంటర్ పై ఆకస్మిక దాడి చేసి, నిందితుడు వేణుగోపాల్ ను పట్టుకొన్నారు.

### రెడీగా ఉన్న 106 సర్టిఫికెట్ల పట్టివేత

నిందితుడు రుద్ర వేణుగోపాల్ ను పట్టుకున్న తర్వాత



తమదైన శైలిలో విచారిస్తే.. ఇదివరకే తయారు చేసి రెడీగా ఉంచిన 106 నకిలీ సర్టిఫికెట్లు, కంప్యూటర్, ప్రింటర్, పేపర్ కటింగ్ మిషన్, లామినేషన్ మిషన్, మానిటర్లను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన కోరుట్ల సీఐ సురేష్ బాబు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల ఎస్సై చిరంజీవి, సీసీఎస్ ఎస్సై కే రాజు, కానిస్టేబుళ్లు అఫ్రోజ్, సాజిద్, వినోద్, సురేష్, కమలాకర్ ను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

### సర్టిఫికెట్లు పొందినవారిలో దడ

కోరుట్ల పట్టణంలో 'నకిలీ సర్టిఫికెట్'ల దందా వెలుగుచూడడంతో కలకలం సృష్టించింది. పోలీసుల దాడిలో 106 సర్టిఫికెట్ లు పట్టుబడడంతో 'ఆర్డర్' పెట్టిన ఔత్సాహికుల గుండెల్లో దడ మొదలైనట్లు తెలుస్తోంది. అదే విధంగా ఇది వరకే ఈ సెంటర్ లో తమకు అనుకూలమైన.. అవసరమైన 'సర్టిఫికెట్'లను పొందిన వారు కూడా హడలిపోతున్నట్లు తెలియవచ్చింది.పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.!

### గతేడాది 'పాస్‌పోర్ట్'ల తయారీ రాకెట్!

కోరుట్ల కేంద్రంగా నకిలీ పాస్‌పోర్టుల రాకెట్ గుట్టురట్టై సంచలనం సృష్టించింది. కౌంటర్ ఇంటెలిజెన్స్, సీఐడీ అధికారులు సంయుక్తంగా చేసిన దాడులతో డొంకంతా కదిలింది.కోరుట్ల, హైదరాబాద్‌తోపాటు మరో రెండు పట్టణాల్లో 108 నకిలీ పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకున్నారు. అన్నికోణాల్లోనూ లోతుగా విచారణ చేసి ముఠాను పట్టుకున్నారు. రెవెన్యూ, విద్యాశాఖ, పోలీసు శాఖ సిబ్బందిపై కూడా ఆరా తీసి అసలైన నేరస్తులను గుర్తించి 12 మంది సభ్యుల ముఠా అరెస్ట్ ను చేసారు.అనుమానితుల ఇండ్లల్లో సోదాలు చేసి, భారీగా నకిలీ పాస్‌పోర్టులు, తయారీకి ఉపయోగించే నకిలీ ధ్రువీకరణ పత్రాలు, హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌లు స్వాధీనం చేసుకున్నారు.ఈ 'నకిలీ పాస్ పోర్ట్'ల దందా ఉదంతం వెలుగులోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తుందనగా.. తాజాగా ఇప్పుడు 'నకిలీ సర్టిఫికెట్'ల దందా వెలుగుచూడడంతో కోరుట్ల ప్రజలు విస్తుపోతున్నారు.! ప్రస్తుతం పట్టణంలో ఈ సంఘటనలకు సంబంధించిన ముచ్చట్లు జోరుగా సాగుతున్నాయి.!!



# ములుగు జిల్లాలో జోరు వాన..

### వెంకటాపురంలో 25.8సెంటీమీటర్ల వర్షం..

### పలుచోట్ల పొంగిన వాగులు..

### రాకపోకలకు అంతరాయం..

### ఉమ్మడి వరంగల్ లో పలుచోట్ల భారీ వర్షం..

### నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు..

**నేటి సాక్షి, వరంగల్ ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం, బుధవారం భారీ వర్షం కురిసింది. ములుగు జిల్లా వెంకటాపురం(నూగూరు), వాజేడు, ఏటూరునాగారం మండలాల్లో జోరు వాన కురిసింది. రాష్ట్రం లోనే అత్యధికంగా వెంకటాపురం మండలంలో 25. 8సెంటీ మీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా ములుగు జిల్లాలోని పలుచోట్ల వాగులు పొంగాయి. కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. గోవిందరావుపేట మండలంలో అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల చల్వాయి గ్రామంలో పలు ఇళ్లల్లోకి చేరాయి. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ములుగు జిల్లాలో 51.1మిల్లి మీటర్లు, జయశంకర్ భూపాలపల్లి లో 14.5మిల్లి మీటర్లు, మహబూబాబాద్ లో 3.5మిల్లి మీటర్లు, వరంగల్ జిల్లాలో 5.55మిల్లి మీటర్లు, హనుమకొండ జిల్లాల్లో 6.4మిల్లి మీటర్లు, జనగాం జిల్లా లో 2.8మిల్లి మీటర్లు వర్షం కురిసింది. వర్షం కారణంగా చెరువుల్లోకి నీరు చేరుతున్నాయి. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు మండలాల్లో పొగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మంగపేట లోని పలు ఇండ్లలోకి నీళ్లు చేరాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి వర్షం కురుస్తుండడంతో టేకుమట్ల మండలంలోని పల్లి కిష్టంపేట గ్రామాల మధ్య మానేరు వాగు తెగి రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలకుఇబ్బందులు కలుగకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు పర్యవేక్షస్తున్నారు.

### బొగత జలపాతంలో వరద ఉధృతి.



భారీ వర్షం కారణంగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బొగత జలపాతం లో వరద ఉదృతి తీవ్రంగా మారింది. దీంతో జలపాతం వద్ద సందర్శకుల రాకను అధికారులు తాత్కాలికంగా నిషేధించారు. వర్షాల ధాటికి జలపాతాల వద్ద నీటి ప్రవాహం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాపాయం ఉన్నందున ప్రయాణికులు, పర్యాటకులు జలపాతాల వైపు రాకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. పర్యాటకుల రద్దీ అధికంగా ఉండే సెలవు రోజుల నేపథ్యంలో పోలీసులు, అటవీశాఖ, పర్యాటకశాఖ అధికారులు అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బారికేడ్లు ఏర్పాటు చేసి సందర్శకుల ప్రవేశాన్ని పూర్తిగా ఆపివేశారు.

### పరిశీలించిన మంత్రి సీతక్క

వర్షం కారణంగా ములుగు జిల్లాలోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క పర్యటించారు. గోవిందరావుపేట మండలం, పస్రా, తాడ్వాయి మధ్య ఉన్న జలగలంచ, గుండ్ల వాగు ల వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ములుగు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీచేశారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుంచి ప్రజలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అత్యవసరమైతే జిల్లా అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

### ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరువాగు..

మహబూబాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా గార్ల మండలం గార్ల-రాంపురం గ్రామాల మధ్య ఉన్న మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దాంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గార్ల మండల కేంద్రం నుంచి రాంపురం, కొత్త తండా, మద్దివంచ, గుండ్రాతిమడుగు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలకేంద్రంలో చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు.

### 18.1 అడుగులకు చేరిన పాకాల సరస్సు నీటిమట్టం.

రెండు రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. వారం క్రితం వరకు పాకాల సరస్సులో 17.6 అడుగుల నీరు ఉండేది. బుధవారం ఉదయానికి 18.1 అడుగులకు చేరుకుంది. పాకాల కింద సుమారు 20 వేలకు పైగా ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ వర్షాలకు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### నేడు రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు గురువారం, శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ అవకాశాలు కురిసే అవకాశముందని తెలిపింది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కూలీ పోయే ఇండ్లలో ఉండొద్దు
- చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దు
- విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



**నేటి సాక్షి, కోరుట్ల (రాఘవరపు సర్వయ్య) :** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు మండల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉంటు సేవలు అందించాలని సూచించారు. భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల దృష్ట్యా కడెం ప్రాజెక్టు నుండి గోదావరి నదిలోకి నీళ్లు వదిలే అవకాశం ఉన్నందున గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నది పరీవాహక ప్రాంతాల్లో కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు.జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కూలీ పోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

### జనాలు అలెర్ట్‌గా ఉండాలి

భారీవర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళ వద్దని హెచ్చరించారు. చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ముట్టుకోరాదని సూచించారు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గానీ వెళ్లొద్దని చెప్పారు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలన్నారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండగలరని విజ్ఞప్తి చేశారు.

### వాహనదారులూ బీ అలెర్ట్

ముఖ్యంగా వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండని సూచించారు. వర్షానికి రోడ్లు కొట్టకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని కోరారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

### సెల్ఫీలు తీసుకోకూడదు

గోదావరి నది పరీవాహక గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటి సాక్షి, సిరిసిల్ల:** గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు జిల్లాలో 39 మంది అభ్యర్థులు హాజరవుతారని, సిరిసిల్ల లోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు చేపడుతామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్%c% చేతి గడియారాలు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైదరాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, విద్యాలయం ఆవరణలో శానిటేషన్ పనులు చేపట్టాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాలని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ షాపులను మూసివేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎండీ సెస్ రామ సుబ్బారెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 24 జూలై 2025 కరీంనగర్


# టీమిండియా సరికొత్త రికార్డ్

## తొలిసారి ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి... 93 ఏళ్లలో ఇదే తొలిసారి..!








ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా సరికొత్త రికార్డ్‌ను నమోదు చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలిసారి ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి దిగింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. వరుసగా నాలుగో టెస్ట్‌లోనూ శుభ్‌మన్ గిల్ టాస్ గెలవలేదు. ఈ మ్యాచ్‌కు టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. వరుసగా మూడు టెస్ట్‌ల్లో విఫలమైన కరుణ్ నాయర్‌పై వేటు వేసిన టీమిండియా.. సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకుంది. గాయాలతో జట్టుకు దూరమైన ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి స్థానాలను అన్షుల్ కంబోజ్, శార్దూల్ ఠాకూర్‌లతో భర్తీ చేసింది. దాంతో టీమిండియా సరికొత్త చరిత్రను లిఖించింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు 592 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా భారత్ ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి దిగలేదు. ఇప్పటి వరకు భారత్ గరిష్టంగా నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లతోనే ఆడింది. తాజా మ్యాచ్‌లో మాత్రం యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రూపంలో ఐదుగురు లెఫ్టార్మ్ బ్యాటర్లతో బరిలోకి దిగింది. కరుణ్ నాయర్ స్థానంలో సాయి సుదర్శన్ బరిలోకి దిగడంతో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషభ్ పంత్.. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉంటాడని ప్రచారం జరిగినా అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించి బరిలోకి దిగాడు. ఈ సిరీస్‌లో రిషభ్ పంత్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. 6 ఇన్నింగ్స్‌ల్లో 425 పరుగులు చేశాడు. తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో పంత్ శతకాలు(134, 118) బాదాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. 120 పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్(98 బంతుల్లో 4 ఫోర్లతో 46), యశస్వి జైస్వాల్(107 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 58) శుభారంభం అందించి వెనుదిరిగారు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేఎల్ రాహుల్ ఔటవ్వగా.. హాఫ్ సెంచరీ పూర్తి చేసిన యశస్వి జైస్వాల్‌ను లియామ్ డాసన్ పెవిలియన్ చేర్చాడు. 8 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ టెస్ట్‌ల్లోకి రీఎంట్రీ ఇచ్చిన డాసన్.. తాను వేసిన రెండో ఓవర్ తొలి బంతికే వికెట్ తీసాడు.

## కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్న జైస్వాల్

టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో అప్పర్ కట్‌తో ఔరా అనిపించాడు. తొలి సెషన్ ఆటలో ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్‌ను తనదైన అప్పర్ కట్‌తో బౌండరీ తరలించాడు. ఈ షాట్‌కు జోఫ్రా ఆర్చర్‌తో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లు వావ్.. అంటూ నోరెళ్లబెట్టారు. మూడో టెస్ట్‌లో ఆర్చర్ బౌలింగ్‌లోనే (13, 0) ఔటైన జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో మాత్రం ఆ తప్పిదాలను రిపీట్ చేయలేదు. భారత తొలి ఇన్నింగ్స్ 24వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఆర్చర్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ ఆఖరి వరకు వెయిట్ చేసి అప్పర్ కట్ షాట్ ఆడాడు. ఫస్ట్ స్లిప్ ఫీల్డర్‌పై నుంచి బంతి బౌండరీకి దూసుకెళ్లింది. మరోవైపు నియంత్రణ కోల్పోయి జైస్వాల్ కిందపడిపోయాడు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఈ షాట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 'జైస్వాల్..ఏం గుండెరా నీది'అని ఈ షాట్‌ను మెచ్చుకుంటున్నారు. కొంచెం అటు ఇటైనా.. జైస్వాల్ ఔటయ్యేవాడు. రిస్క్ చేసి బంతిని అద్భుతంగా బౌండరీ తరలించాడు. వరుసగా నాలుగో టెస్ట్‌లోనూ టాస్ ఓడిన భారత్.. బ్యాటింగ్‌కు దిగింది. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆచితూచి ఆడిన ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ వికెట్ నష్టపోకుండా 26 ఓవర్లలో 78/0 స్కోర్‌తో తొలి సెషన్‌ను ముగించారు. ఇద్దరూ హాఫ్ సెంచరీకి చేరువయ్యారు.

## పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర



టీమిండియా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర సృష్టించాడు. 35 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్ర చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌తో అన్షుల్ కంబోజ్.. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. భారత్ తరఫున టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన 318వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు. భారత పేసర్లు ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో అన్షుల్ కంబోజ్ ఈ అవకాశాన్ని అందుకున్నాడు. ఆకాష్ దీప్ తరహా శైలిలోనే బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉండటంతో ప్రసిధ్ కృష్ణను కాదని ఈ యువ పేసర్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. దాంతో అనిల్ కుంబ్లే సరసన ఈ యువ పేసర్ నిలిచాడు. 1990లో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానం వేదికగానే అనిల్ కుంబ్లే టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అన్షుల్ కంబోజ్.. ఈ మైదానంలో తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. ఓవరాల్‌గా ఈ మైదానంలో అరంగేట్రం చేసిన 11వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు. 51 ఏళ్ల తర్వాత ఈ ఘనతను అందుకున్న తొలి భారత పేసర్‌గా రికార్డ్ సాధించాడు. 1974లో మదన్ లాల్ ఇదే మైదానంలో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. హర్యానాకు చెందిన అన్షుల్ కంబోజ్.. గత సీజన్ రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్‌లో అన్షుల్ కంబోజ్ మెరుగైన రికార్డ్స్ ఉన్నాయి. జయ్ హజారే ట్రోఫీ 2023-24లో హర్యానా విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 3.58 ఎకానమీతో 17 వికెట్లు పడగొట్టాడు. 30 టీ20ల్లో 19.85 సగటుతో 28 వికెట్లు పడగొట్టాడు. 25 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 20.20 సగటుతో 40 వికెట్లు తీసాడు. 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 22.89 సగటుతో 79 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ ఏ తరఫున రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు. బ్యాటింగ్ సామర్థ్యం కలిగి ఉండటం అతని అదనపు బలం. దాంతోనే అతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో వెనుకంజలో ఉన్న టీమిండియా.. సిరీస్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్ గెలవడం కీలకం. ఈ మ్యాచ్‌లోనూ టాస్ ఓడిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. భారత ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ నిలకడగా ఆడి తొలి సెషన్‌ను 78/0తో ముగించారు.




## మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

### వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం

ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్?లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్?ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్?లో తొలిసారిగా టీ20 సిరీస్?ను సొంతం చేసుకున్న టీమ్?ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్?లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది. హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్?, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో ఓడిపోయింది.



## జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!

ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్-కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ "జాతీయ క్రీడా సమాఖ్య( %చీూఖీ%)"గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని %చీూఖీ%లు దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు ద్వారా ఎన్‌ఎస్‌ఎఫ్‌లపై ప్రభుత్వం నియంత్రణ ఉండదు.. క్రీడా సమాఖ్యల పాలనకు సహాయకారిగా మాత్రమే ప్రభుత్వం వ్యవహరిస్తుంది. జాతీయ క్రీడా ట్రిబ్యునల్: ఎంపికలు లేదా అంతర్గత ఎన్నికలకు సంబంధించినవి సహా బీసీసీఐతో కూడిన ఏవైనా వివాదాలు ఇప్పుడు త్వరలో ఏర్పడే జాతీయ క్రీడా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించబడతాయి. కార్యనిర్వాహక సభ్యుల గరిష్ట వయోపరిమితి 70 నుండి 75 సంవత్సరాలకు పెరుగుతుంది. ఇది ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ (70) వంటి వారికి కొనసాగడానికి అవకాశం కల్పిస్తుంది. 2020లో సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చిన బీసీసీఐ, ఈ కొత్త చట్టంతో జాతీయ క్రీడా మండలి పర్యవేక్షణకు మరింతగా లోబడి ఉంటుంది. ఈ కొత్తగా ప్రతిపాదించిన సంస్థ పాలన, సమ్మతి, ఆర్థిక జవాబుదారీతనాన్ని పర్యవేక్షిస్తుంది. 2028 ఒలింపిక్స్‌లో పురుషులు, మహిళల క్రికెట్ శతాబ్దానికి పైగా మొదటిసారిగా ప్రదర్శించబడుతున్నందున ఈ చర్య అనివార్యంగా కనిపిస్తుంది.

## రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు ఆడటం కష్టమే..




ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %u%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లీ షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లీ, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్ట్‌లలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. 'వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు' అని హర్భజన్ వివరించాడు. ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల %ఖ్రూ% సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. 'ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.' అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను‘ అని చెప్పారు.





# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు నిత్యామీనన్

బాషతో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మీనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు.



రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# మళ్లీ కలుద్దామా..? అల్లు అర్జున్ కోసం ఎదురుచూస్తున్న పూజ హెగ్డే

ఒకప్పుడు గోల్డెన్ లెగ్ గా పిలవబడిన.. హీరోయిన్ పూజ హెగ్డే%ొ%అలా వైకుంఠపురంలో, అరవింద సమేత లాంటి బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించింది. అయితే గత కొద్ది రోజుల నుంచి..మాత్రం ఈ హీరోయిన్ కెరియర్ అంత సాఫీగా సాగడం లేదు. వరుస ఫ్లాపులతో తెగ సతమతమవుతోంది ఈ బుట్ట బొమ్మ. ఈ మధ్య విడుదలైన సూర్య సినిమా రెట్రో.. పైన ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ ఆ చిత్రం సైతం.. డిజాస్టర్ గా నిలిచింది. చిరంజీవి ఆచార్య, ప్రభాస్ రాధే శ్యామ్ సినిమా దగ్గర నుంచి.. నిన్న మొన్నటి వరకు విడుదలైన పూజ సినిమాలు అన్నీ కూడా.. వరుస ప్లాపులుగా నిలిచాయి. ఇక దీంతో మంచి అవకాశాల కోసం తెగ ఎదురుచూస్తోంది ఈ హీరోయిన్. ఈ క్రమంలో పూజా హెగ్డే.. అల్లు అర్జున్ కోసం పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. అసలు విషయానికి వస్తే.. అల్లు అర్జున్, పూజ హెగ్డే కలిసి నటించిన అలా వైకుంఠపురంలో.. చిత్రం అప్పట్లో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా కన్నా ముందు.. ఈ ఇద్దరి జంట డీజే సినిమాతో.. అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహించగా.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరితో కలిసి పూజా హెగ్డే.. తన ఇన్‌స్టాగ్రామ్ స్టేటస్ లో ఒక ఫోటో పెట్టింది. పక్కన హరీష్ శంకర్, దేవి శ్రీ ప్రసాద్ తో పెట్టుకొని ఫోటో తీసుకున్న పూజ పాప.. దానికి క్యాప్షన్ గా.. “మళ్లీ డీజే రి యూనియన్ కి ఛాన్స్ ఉందా.. అల్లు అర్జున్ ఎక్కడ ఉన్నావు..?” అంటూ బన్నీని ట్యాగ్ చేసింది. ఇక ఈ పోస్ట్ చూడగానే.. అల్లు అర్జున్ అభిమానులు తెగ మురిసిపోయారు. అన్నిటికన్నా గొప్ప విషయం ఏమిటి అంటే వెంటనే అల్లు అర్జున్.. 'నెక్స్ట్ టైం తప్పకుండా' అంటూ రిప్లై ఇచ్చేసారు. దీంతో హరీష్ శంకర్.. ఏమన్నా.. డీజే సినిమాకి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారా అంటూ అభిమానులు కామెంట్స్ పెట్టసాగారు. మొత్తానికి పూజ పెట్టిన పోస్ట్.. దానికి అల్లు అర్జున్ ఇచ్చిన రిప్లై ప్రస్తుతం తెగ వైరల్ అవుతూ అందరిని తెగ ఆకట్టుకుంటోంది.

# స్ట్రాంగ్ గా కనిపిస్తున్నా, లోలోపల కుమిలిపోతున్నా



బుల్లితెరపై సందడి చేసే అందాల భామ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గతంలో పలు సినిమాల్లో నటించిన రష్మి వాటి ద్వారా పెద్దగా బ్రేక్ అందుకోలేకపోయారు. కానీ ఎప్పుడైతే జబర్దస్త్ షో లో రష్మీ అడుగుపెట్టారో అప్పట్నుంచి తన కెరీరే మారిపోయింది. ప్రస్తుతం బుల్లితెర యాంకర్లుగా రాణిస్తున్న వారిలో రష్మీ కూడా ఒకరు. కేవలం జబర్దస్త్ మాత్రమే కాకుండా పలు షో లకు యాంకర్ గా వ్యవహరిస్తున్న రష్మీ సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటారనే విషయం తెలిసిందే. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా వెల్లడించే రష్మీ ఇప్పుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఓ నెల రోజుల పాటూ తన సోషల్ మీడియా అకౌంట్స్ కు బ్రేక్ ఇవ్వనున్నట్టు రష్మీ ఓ పోస్ట్ చేస్తూ దాన్ని డిజిటల్ డీటాక్స్ అని పేర్కొన్నారు. ఆ పోస్ట్ లో ఓ నెల రోజుల పాటూ డిజిటల్ డీటాక్స్ పాటించాలనుకుంటున్నానని ఇప్పటికే వ్యక్తిగతంగా, ప్రొఫెషనల్ గా చాలా లో గా ఉన్నానని, కొన్ని సార్లు సోషల్ మీడియా మన నిర్ణయాలను ప్రభావితం చేస్తుందని, అది మన ఆలోచనలపై, మానసిక స్థితిపై చాలా తీవ్రంగా ప్రభావం చూపుతుందని, అందుకే నెల రోజుల పాటూ రెస్ట్ తీసుకుంటున్నానని చెప్పారు. మళ్లీ తిరిగి వచ్చే టైమ్ కు ఇప్పటికంటే స్ట్రాంగ్ గా ఉంటానని, డబుల్ ఎనర్జీతో తిరిగి వస్తానని, అలా రావాలంటే ఇప్పుడు ఉన్న ఎనర్జీని మళ్లీ తిరిగి తెచ్చుకోవాలి, దానికి ఇప్పుడు తనకు ఆత్మపరిశీలన కూడా అవసరమని, ఇది సోషల్ మీడియా ప్రభావం లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఉంటేనే కుదురుతుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఎలాంటి సిట్యుయేషన్ లోనైనా మీరంతా నన్ను స్ట్రాంగ్ అమ్మాయిగానే చూశారని, కానీ నిజానికి లోపల చాలా కుమిలిపోతున్నానని, అందుకే కొన్ని విషయాలు సర్దుబాటు చేసుకోవాల్సిన టైమొచ్చిందని, మీకు టచ్ లో లేకపోయినా మీరు చూపించే ప్రేమ, సపోర్ట్ ఎప్పుడూ ఇలానే ఉంటాయని ఆశిస్తున్నానని ఎమోషనల్ పోస్ట్ చేశారు రష్మీ. రష్మీ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా అసలు ఆమెకు ఈ పరిస్థితి రావడానికి కారణమేంటని కొందరు కామెంట్ చేస్తుంటే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో రష్మిని మిస్ అవుతామని కామెంట్ చేస్తున్నారు. ఇంకొందరు రష్మీ స్ట్రాంగ్ గా కమ్ బ్యాక్ అవాలని కోరుకుంటున్నారు. ఈ నెల రోజులు రష్మీ ఫోటోలను, గ్లామర్ స్టిల్స్ ను అందరూ మిస్ అవడమైతే ఖాయం.


# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు– పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు– ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు– ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ–జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ– రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



# హాట్‌కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది..నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు– రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025


# మహెూన్నత మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ

- పశుసంవర్ధక, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** మహెూన్నత మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ అని రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలో ని చిన్న చింతకుంట మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వృత్తి రిత్యా, వ్యక్తిత్వ రిత్యా, సంస్కార రిత్యా మహెూన్నతమైన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని అన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందానికి మంత్రితోపాటు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మంత్రి వాకిటి శ్రీహరితో పాటు ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డిలకు ఉపాధ్యాయులతోపాటు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంధు విజయవంతం

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్




**నేటి సాక్షి రిపోర్టర్( ఏం సుధాకర్ గౌడ్ ) శంకర్పల్లి న్యూస్** :ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ స్కూలు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బందుకు మద్దతు తెలిపారని అన్నారు.ఖాళీగా ఉన్న టీచర్, %వీజూ, ఐజూ% పోస్టులు భర్తీ చేయాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలి. గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్పాసులు ఇవ్వాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి %చీజూ%-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంకర్పల్లి నాయకులు హనుమంత్ ,నవీన్,వరుణ్, వరుణ్ తేజ, అభిరామా , అల్తాఫ్, రాము, విష్ణువర్ధన్, అరవింద్, ఆకాష్, ఋషి, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు

# పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**నేటి సాక్షి ప్రతినిధి ( ఎం సుధాకర్ గౌడ్ ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని అంతారం, ఆలూర్, తంగడిపల్లి, మడికట్టు గ్రామాలలో మరియు చేవెళ్ల మండల కేంద్రంలో , ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించినట్లు వామపక్ష, పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘాల నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, పాండు, అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు, నాయకులు, న్యాలట అశోక్, పాండు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చందుర్తి లో స్థానిక సంస్థల బీజేపీ మండల కార్యశాల నిర్వహణ

- ముఖ్య అతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరైనారు..




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఈ అభివృద్ధిని ప్రతి ఓటరుకు తెలియజేయడం కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి వచ్చే నిధుల్లో 80 శాతం వరకు కేంద్ర ప్రభుత్వమే అందిస్తోందని, గరీబ్ కళ్యాణ్ యోజన కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు 5 కిలోల ఉచిత బియ్యం, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పనులు, రైతులకు ఎరువులు, అంగన్వాడీల ద్వారా బాలింతలకు పౌష్టిక ఆహారం వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలను గ్రామసభల ద్వారా గ్రామస్థులకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, నియోజకవర్గ ఇన్చార్జ్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచిటి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరిక గంగరాజు, నాయకులు చిలుముల హనుమయ్య చారి, చింతకుంట గంగాధర్, మండల ఉపాధ్యక్షులు లోకోజి సతీష్ ,కొండా మాదవి, గడి కొప్పుల జీవన్, మటకం మల్లేశం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్, యువమోర్చా అధ్యక్షులు, కార్యదర్శులు అయోధ్య పరశురాములు, బద్దం తిరుమలరెడ్డి, కొక్కుల నరేష్ బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల పై ఆంక్షలా...

## ఎన్ని అవంతరాలు సృష్టించిన తగ్గేదేలే అంటున్న సర్పంచ్ ఏకాంబరం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఎస్ఆర్ పురం: శ్రీ రంగరాజపురం మండలం వెంకటాపురం పంచాయతీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు చిరంజీవి కుమారుడు యువ నాయకుడు సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించిన వెంకటాపురం సర్పంచ్ ఏకాంబరం.ఈ పుట్టినరోజు వేడుక వేడుకలు సందర్భంగా పొదలపల్లి గ్రామానికి చెందిన కొంతమంది టిడిపి నాయకులు... పుట్టినరోజు వేడుకలు నిర్వహించకూడదని, మేం చెప్పినట్టే మీరు నేర్చుకోవాలని... హుకుం జారీ చేశారు. వారు ఎన్ని సంఘటనలు ఏర్పరిచిన, ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన, ఎన్ని రకాలుగా అడ్డుకున్న, ఈ వేడుకలను ఆపేది లేదు అంటూ ఏమాత్రం తగ్గకుండా ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రజల సమక్షంలో ఊరేగింపుతో వైఎస్ఆర్సిపి యువ నాయకుడు సతీష్ రెడ్డి జన్మదిన వేడుకున్న ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం గ్రామస్తులకు కేకు పంచిపెట్టి అందరికీ అన్నదానం నిర్వహించారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మంత్రి, ఎమ్మెల్యే




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం నంద్యాల మెయిన్ రోడ్డు నుండి 2 కోట్ల 70 లక్షల రూపాయలతో నిధులతో ఉంద్యాల తాండవరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన మంత్రితోపాటు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల నూతన SI గా..



**నేటి సాక్షి . చిలుకూరు .రిపోర్టర్ :** చిలుకూరు .మండల. నూతనSI గా నియమితులైన సురేష్ రెడ్డి గారికి అభినందనలు. ఆయన మాట్లాడుతూ య-ువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని. మండలంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా తమకి సహకరించాలని కోరారు

# డ్రైన్ మరియు సీసీ రోడ్డుకి భూమి పూజ



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో నేడు %జు+ూ% వర్క్ సంభందించి గర్వంధుల పెద్ద మల్లయ్యా ఇంటి నుండి కైలాస చిరంజీవి ఇంటి వరకు సైడ్ డ్రైన్ మరియు సీసీ రోడ్డుకి బుధవారం రోజున భూమి పూజ చేసి పనులని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

10 గురువారం 24 జూలై 2025


# బనకచర్ల ప్రాజెక్టు అక్రమం

**చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

- **విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ )** :జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజవర్గం గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి మాట్లాడు తూ పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించడం కోసం ఏపీ నిర్మించ తలపెట్టిన అక్రమ ప్రాజెక్టే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టు.పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుత్తు ఈనాడు తెలంగాణ రాష్ట్రము యొక్క నీళ్లను ఆంధ్ర కు దోచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం దుర్మార్గం. ఇంత వరకు స్కాలర్షిప్లు ఇవ్వలేదు. విద్యార్థులకు ఇస్తామన్న ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వలేదు. మరియు అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని తీవ్రమైన మోసం చేసినటువంటి మోసకారి రేవంత్ రెడ్డి.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10 వేలు, ఇంటర్మీడియట్ పాస్ అయితే 15 వేలు డిగ్రీ పాస్ అయితే 25 వేలు పీజీ పాస్ అయితే లక్ష, ఏం ఫీల్, పిహెచ్డి పూర్తిచేస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాను ఘోరంగా మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్. 6 గారంటీలకు, 420 హామీలకు తూట్లు పొడిచి ఈనాడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మరియు బిజెపి ప్రభుత్వంతో అంటకాగుతూ పదవిని కాపాడుకుంటు న్నటువంటి మోసకారి రేవంత్ రెడ్డి తక్షణమే గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.లేని పక్షంలో భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ లక్షల మంది విద్యార్థులతో రేవంత్ ప్రభుత్వంను ముట్టడిస్తాము అని హెచ్చరించారుఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగ నాయకులు నేరెళ్ల మహేష్ అవుల సాయి,రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా కల్వర్టు



**నేటి సాక్షి, కోటపల్లి:** చెన్నూరు నియోజక వర్గం కోటపల్లి మండలంలోని నక్కలపల్లి కి వెల్లె దారిలో ఉన్న కల్వర్టు భారీ వర్షాలు కురవడం వల్ల కొంతమేర పగిలి పోయి ప్రమాదకరంగా మారింది. వాహనాలు కల్వర్టు పై నుండి నడిచేటప్పుడు ఏ క్షణమైనా అది కూలి పోయి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోయారు. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు తక్షణమే స్పందించి ఆ కల్వర్టు కి మరమ్మతులు చేపించి ప్రమాదం జరగకుండా చూడాలని , అలాగే ఖరీఫ్ సీజన్ కావున రైతులు ఎరువుల బస్తాలు తెచ్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తితి వస్తుందని, ఎక్కడి రవాణా అక్కడే స్తంభించి పోతుందని తక్షణమే ఆ దారిపై ఉన్న కల్వర్టు బాగు చేసి సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు కోరారు.

# వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారం దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర, అడ్డాకుల మండలాల పరిధిలోగల పెట్రోల్ బంకులలో ఆయా శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వం వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. అట్టి ఆదేశానుసారం దేవరకద్ర, అడ్డాకుల మండలాల పరిధిలోగల పెట్రోల్ బంకులను సందర్శించారు. ఈ తన ఖీలలో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కృష్ణయ్య , మరియు పోలీస్ సిబ్బంది సుభాష్, సహాయ వ్యవసాయ సంచాలకులు మాధవి లత, ఏ. ఓ. రాజేందర్ అగర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని, పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య.**



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 23, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం:10:00 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.మరికల్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య . ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల ఫంక్షన్ హాల్ నారాయణపేట రోడ్ మరికల్ మండలంలో నారాయణపేట జిల్లా సాధకుల, పార్టీ జిల్లా అధ్యక్షులు నారాయణపేట జిల్లా మాజీ శాసనసభ్యులు.ఎస్.రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రానున్న స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని ప్రజల తరఫున బి.ఆర్.ఎస్ పార్టీ తరపున మన నాయకులు ఎస్.రాజేందర్ రెడ్డి నిత్యం ప్రజల తరపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని కార్యకర్తలలో నూతన ఉత్సాహం నింపాలని మన పార్టీ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని పార్టీ నాయకత్వం నిర్ణయించడం జరిగింది.కావున పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి లు మాజీ ఎంపీపి లు పిఎసిఎస్ చేర్మెన్ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ మండల కో ఆప్షన్ మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు యువజన సంఘం అధ్యక్షులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలు మాజీ వార్డ్ నెంబర్లు, మాజీ రైతుబంధు అధ్యక్షులు, మరియు పార్టీకి బలం బలగం చేయూత అయిన పార్టీని నమ్మిన పార్టీ కార్యకర్తలు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఉ నికిని చాటి చెప్పాలని మరియు విజయవంతం చేయాలని కోరారు.

# రైతులు సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

- **ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామారెడ్డి**



**నేటి సాక్షి ,నారాయణపేట, జులై 23,(ఇమామ్ సాబ్) :** నారాయణ పేట జిల్లాలోనిమరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ధన్వాడ మండల సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామారెడ్డి అన్నారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఎఫ్ పి ఓ సభ్యత్వ నమోదు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో ఉన్న వివిధ గ్రామాల రైతులు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రతి రైతు రూ,2000 రూపాయలు, భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు 4 పాస్పోర్ట్ ఫోటోలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఈవో వెంకట రాములు, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల కృష్ణయ్య,మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి గొల్ల రాజు బొంత మొగులయ్య, మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, జె,రవి, టైలర్ మొగులయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు..!

- **200 కోట్ల మంది మహాలక్ష్మిలు ప్రయాణం**
- **కప్పటి పాండురంగారెడ్డి మాజీ గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్**
- **నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు**









**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ లో.. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని పాండురంగా రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లని, శ్రామికులని, ఇతర సిబ్బందిని, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు సమారుగా నాలగు నుండి పదివేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని పాండురంగా రెడ్డి తెలిపారు. ప్రయాణాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఆహ్వానించాలని.. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను మంత్రి గారు ఆదేశించారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కప్పాటి పాండురంగారెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025


# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్

**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్ గౌడ్ ) మొయినాబాద్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి గోటూరు చరణ్ గౌడ్ ఆధ్వర్యం లో ప్రభుత్వ ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు విద్యాసంస్థల బంధు నిర్వహించడం జరిగిందని అన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు ఎంఈఓ డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థలైన చైతన్య నారాయణ కళాశాలలు, పాఠశాల ల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని రాష్ట్రవ్యాప్తంగా బందు నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల




లో మౌలిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు మొయినాబాద్ మండల కేంద్రంలో బందుకు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోటూరి చరణ్ గౌడ్, రేశ్వంత్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు ప్రశాంత్, అంకుష్, కే విష్ణువర్ధన్, బోడ వివేక్, సాయి కమల్ ప్రణీత్ మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలి

- ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు భద్రత కార్డులు అందించాలి

**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి జులై 23 :** ఈ- పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు భద్రత కార్డు,కల్పించాలంటూ పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలంటూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారికి వినతి పత్రం. ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయుట కై విన్నవించుట వారం రోజులలో మా సమస్య పరిష్కరించని యెడల విధులు బహిష్కరించనున్నట్లు ముందస్తుగా తమరికి తెలియ జేయుట గురించి, తెలంగాణ రాష్ట్రంలో (32) జిల్లాలలో (1579)మంది ఈ-పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లుగా మండల స్థాయిలో వివిధ గ్రామాల్లో క్లస్టర్ ప్రకారం గా విధులు నిర్వహిస్తున్నాము.కాగా రాష్ట్రం లో విధులలో ఉ న్న ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లలకు ఈ మధ్య కాలంగా అనగా జనవరి 2025 మాసము నుండి మా వేతనములు కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ ద్వారా పొందుతున్నాము.ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా మేము 2015 వ సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నాము.ప్రభుత్వం వారు మాకు ఇంతవరకు ఎలాంటి ఉద్యోగ భద్రత కాని, ఎలాంటి సౌకర్యాలు కాని కల్పించబడలేదు.కావున దయామయులైన తమరు మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొనిగత 10 సంవత్సరాల నుండి మేము ఎదురుచూసే HR పాలసీ



ని వెంటనే అమలు అయ్యే విధంగా తమరి ద్వార ప్రభుత్వానికి నివేదిక పంపాలని, వెంటనే పెండింగ్ లో ఉన్న ఏప్రిల్, మే, జూన్,2025 వరకు గల మూడు నెలల వేతనాలు చెల్లించాలని తమరిని కోరనైనది. ఈ నేపథ్యంలో తేది: 23.07.2025 నుండి శాంతియుత విధానంగా మా సమస్యలను ఉన్నత అధికారులు గమనించేలా చేయడానికి ఈ-పంచాయతి ఆపరేటర్ల సంఘం తమరితో మనవి చేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ కల్లేపెల్లి రఘువరన్, సాటిక రజినీకాంత్ రెడ్డి, ఎండీ అఫ్రోజ్ పాల్గొన్నారు.

# చంద్రగిరి కోటను సందర్శించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్

- సెప్టెంబర్ నెలలో చంద్రగిరి కోటను మహిళా సాధికారత కమిటీ సభ్యులు సందర్శిస్తారని వెల్లడి..
- కోట చరిత్రను అసెంబ్లీ స్పీకర్ కు వివరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** సెప్టెంబర్ 14, 15 తేదీలలో తిరుపతి నగరంలో జాతీయ స్థాయి మహిళా సాధికారత కమిటీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీ మహిళా సాధికారత కమిటీ సభ్యులు, పార్లమెంటు మహిళా సాధికారత కమిటీ సభ్యులు, పార్లమెంటు స్పీకరు, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక కట్టడమైన చంద్రగిరి కోటను మహిళా సాధికారత కమిటీ సభ్యులు సందర్శించనున్నారు. ఈ సమావేశాల ఏర్పాట్లపై తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు,తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో కలిసి చంద్రగిరి కోటను సందర్శించారు. చంద్రగిరి కోట ప్రాశస్త్యాన్ని, విశేషాలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ కు వివరించారు,చంద్రగిరి కోటను



సందర్శించే మహిళా సాధికారత కమిటీ సభ్యులకు చంద్రగిరి కోటలో మ్యూజికల్ లైట్స్ షోను ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఆ రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు వారికి పసందైనా విందును ఏర్పాటు చేస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు.. దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథుల కోసం ఆంధ్ర ఆతిథ్యం అదిరిపోవాలని స్పీకర్ సూచించారు. ఈ సందర్భంగా చంద్రగిరి కోట ఆవరణలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడును తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకులు అసెంబ్లీ స్పీకర్ ను తుడా చైర్మన్ ను ఘనంగా సత్కరించారు.

# నీరు వృథా కాకుండా మరమ్మత్తులు చేపట్టండి

## కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నగరంలోని ప్రజలకు సరఫరా అయ్యే త్రాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరు వృథా కాకుండా అరికట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని 45 వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను కార్పొరేటర్ అనీష్ కుమార్, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ నగరంలో పలుచోట్ల త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృథా అవుతోందని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని అన్నారు. త్రాగునీటి తో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ కాలువ నిర్మాణ పనులను



పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డి.ఈ.లు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి




**నేటిసాక్షి, రాయికల్ :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ మండలం ఇటిక్యాల, బోర్నపల్లి, చింతలూరు, ఒడ్డే లింగాపూర్ గ్రామాల్లో ఉపాధ్యాయులను కలిసి బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు. సీపీఎస్ ఉపాధ్యాయుల డిఎ బాకాయలు ప్రతి నెల చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ లు పాల్గొన్నారు.

# వర్షాలు కురియాలని అల్లీపూర్ లో రుద్రాభిషేకం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయం లో బుధవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని, రైతులు సుఖంగా ఉండాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఆనంతరం భజన కార్యక్రమము నిర్వహించారు . ఆనంతరం శ్రావణమాసం నిత్య భజన 30 రోజుల కార్యక్రమమునకు సంబంధించిన ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. హనుమాన్ భజన మండలి అధ్యక్ష , కార్య దర్శి చిట్యాల భూమయ్య,నామని లక్ష్మీనర్సయ్య , దేవాలయం అనువంశిక అధ్యక్షులు నామని శేఖర్, ఆలయ అర్చకులు గురు లింగు మఠం వినయ్, విక్రమ్, దేవాలయ అధ్యక్షుడు లు నామని శేఖర్, భజన మండలి ఉపాధ్యక్షులు మిట్టపల్లి దామోదర్ , క్యాషియర్ అనుమల్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి ఉరుమడ్ల వాసు, దేవాలయ ప్రధాన పూజారి అంగడి మఠం భువనేశ్వర్ ఆధ్వర్యంలో రుద్రా భిషేక్ జరిగింది.

# రుయా హాస్పిటల్ అంతర్గత రోడ్లకు బి.టి.వేస్తున్న అధికారులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాయలసీమలోనే పేద రోగుల పాలిట వరప్రదాయనిగా ఉన్న రుయా హాస్పిటల్ లోని అంతర్గత రోడ్లను తారు రోడ్లుగా మారుతున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఈ బి.టి.రోడ్లు వేస్తున్నట్లు తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర తెలిపారు. రుయా హాస్పిటల్ డెవలపమెంట్ కమిటీ సమావేశాల్లో చర్చించిన మేరకు బి.టి.రోడ్లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం బి.టి.రోడ్ల పనులను ప్రారంభించారు. తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, రుయా ఆర్.ఎం.ఓ. డాక్టర్ హరికృష్ణ ల పర్యవేక్షణలో ఈ పనులు సాగుతున్నాయి.

# చిన్నారుల పొలంబాట



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం ఆలూర్ గ్రమ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం పొలం బాట పట్టారు. విద్యార్థులకు వ్యవసాయం పట్ల ఆవగహన కల్పించేందుకు ఉపాధ్యాయులు చిన్నారులను వరి నాట్లు వేసే చోటుకు తీసుకెళ్లి ఆవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ఉపాధ్యాయులు అక్కనపల్లి సతీష్, రమేష్, సాయి కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

# దొరికిన సెల్ ఫోను ఎస్సై కి అందజేసిన మాజీ సర్పంచ్.



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 23 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బుధవారం మండల పరిధిలోని పసుపుల మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో మరికల్ ఎస్సై రాములకు దొరికిన రెడ్మీ సెల్ ఫోన్ ను అందజేయడం జరిగింది. స్థానిక విలేకరులతో ఎస్సై రాములు మాట్లాడుతూ ఇటీవల పసుపుల గ్రామం మాజీ సర్పంచ్ కు కురుమూర్తి దేవాలయం దర్శనం కు వెళ్ళినప్పుడు అక్కడ ఈ రెడ్ మీ సెల్ ఫోన్ దొరికినట్లు ఆయన వివరించారు. ఈ విషయమై రాజును ఆయన అభినందించారు.

# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ మంత్రి సబితా



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లో, మాజీ ఎంపీపీ, తాజా మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప కుమారుడు సిద్దాల దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ ఆషాడ మాసం అమ్మవారి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా: సిద్దాల చిన్న బీరప్ప, సిద్దాల అంజయ్య, భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రాజ్ కుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, లక్ష్మణ్ ముదిరాజ్, విజయ్,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, దయానంద్, లలిత జగన్, నిర్మల, సుర్విలత, బిందు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల పరిష్కారానికి దశల వారి పోరాటం

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** యూఎస్ పిఎస్ పాఠశాలలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ ఎస్ పి ఎస్)ఆధ్వర్యంలో మూడు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో జూలై 24న మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల తహసీల్దార్ కు దేవరకద్ర మండల (యుఎస్ పిఎస్)ఉపాధ్యాయ సంఘాల తరపున వినతి పత్రం అందజేస్తున్నట్లు బుధవారం ఆ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. తహసీల్దారు ద్వారా ముఖ్యమంత్రి గారికి మెమో రండం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా (యూఎస్ పిఎఫ్)ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జి హెచ్, స్కూల్ అసిస్టెంట్, పి ఎస్ హెచ్ ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. జీవో నెంబర్ 25 ను సవరించాలన్నారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలి, 40 మంది విద్యార్థులు ఉన్నా ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు వర్క్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. పాఠశాల అవసరాలకు కాకుండా, వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డిప్యూటేషన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలన్నారు. బిఎడ్ బి.ఎడ్ అర్హతలు ఉన్న ఎస్జిటిలు అందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 1. 7.2023 నుండి అమలు చేయాలన్నారు. సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలనీ, తదితర డిమాండ్లతో యూఎస్ పిసి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తరపున ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.శంకర్ టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు డి కృష్ణయ్య, టిఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల ప్రధాన కార్యదర్శి, ఎం వేణుగోపాల్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి అజయ్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, నారాయణమ్మ, టిపిటిఎఫ్ విజయలక్ష్మి, టి పి టి ఎఫ్ సృజన డిటిఎఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి

- **సమన్వయంతో ఎన్నికల్లో సత్తా చాటాలి**
- **మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.**



**నేటిసాక్షి, రాయికల్ :** రానున్న స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా అందరు సమన్వయంతో ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండల కేంద్రంలో ఎంపీటిసి పరిధిల వారీగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎన్నికల నగరా మ్రోగే అవకాశం ఉన్నందున గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు అంత స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, దీంతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, కనీసం విద్యుత్ దీపాలు పెట్టలేని స్థితిలో పంచాయితీలు ఉండడం విచారకరమన్నారు. అలాగే అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు, 420 హామీలను ఇచ్చి యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని, 18 నెల్లా పాలనలో పూర్తి స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చెయ్యలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో పల్లెల్లో పండగ వాతావరణం ఉండేదని, పారిశుద్ద్యం, హరితహారం, హరిత రక్షణ, పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్ ల ద్వారా చెత్త తరలింపు, డంపింగ్ యార్డ్ లు ఇలా పల్లె ప్రగతికి కేసీఆర్ గారు బాటలు వేస్తే, ప్రస్తుత ప్రభుత్వం బాతఖాని లతో కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ గత 18 నెలలుగా అండగా ఉంటూ అలుపెరుగనిపోరాటం చేస్తుందని, దానిలో బీఅరెస్ శ్రేణుల సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే స్ఫూర్తితో గడప గడపకు ప్రభుత్వం వైఫల్యాలను తీసుకెళతూ గత పాలన కు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు మధ్య తేడాను ప్రజలకు క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్ శ్రేణులు వివరించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని, గులాబీ జెండా ఎగురావెయ్యడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, అల్లీపూర్ విండో చైర్మన్ రాజలింగం,మాజీ ఎఎంసి చైర్మన్లు ఉ దయశ్రీ , రాణి సాయికుమార్, మాజీ వైస్ ఎంపిపి మహేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు , మాజీ ప్రజా ప్రతినిధులు లావు చావ్ల రాజేష్, రాజేందర్ గౌడ్, మందుల శ్రీను, సాయి కుమార్, మహేష్ గౌడ్, కన్నక మహేందర్ , రాజేష్ నాయకులు మోర వెంకటేశ్వర్లు, అనుమల్ల మహేష్, సత్యం గౌడ్, ప్రశాంత్ రావు,జానా గంగాధర్, శ్రీరాముల సత్యనారాయణ, రమాపతిరావు ,డా౹౹ఎ రఘునాథ్, సు-రతాని మల్లారెడ్డి, పడాల సత్యం, గంగారెడ్డి, తిరుపతి , హరిష్ , జలపతిరెడ్డి, నరేష్ గౌడ్ , అశోక్, రాజ్ కుమార్ , అడెపు కృష్ణ, ఆదిరెడ్డి శంకర్ నాయక్, నారాయణ , శ్రీను , లక్ష్మణ్, అభికృష్ణ , సంజీవ్ , మునీందర్ రావు, రాంచందర్ రావు, వినోద్, అంజయ్య , రంజిత్, రవి , రజినికాంత్, చిరంజీవి వసంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసుల జోలికి వస్తే సాహించేది లేదు

- **జీవో 49 పై కనీస అవగాహన లేని స్థానిక ఎమ్మెల్లే పాల్వయి హరీష్ బాబు**
- **ఇది ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 23 :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని. ఉమ్మడి అదిలాబాద్. జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ నివాసంలో ప్రెస్ మెట్ నిర్వహించిన మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాబురావు. జూలై 23 రోజున కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ లో మాజీ ఎంపీ,రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ ప్రజలకు అన్యాయం చెయ్యారని, గత ప్రభుత్వం జీవో 49కి బీజం. కల్వల్ టైగర్ జోన్ గా అనుమతి ఇవ్వాలని ఇక్కడ పులుల.నివాసాలు ఉన్నాయని. అప్పటి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఎన్ టి సి ఎల్ కు నివేదిక పంపించినారు అప్పటి ముఖ్యమంత్రి అప్పటి అటవీ శాఖ ఎన్ టి సి ఎల్ కు నివేదిక ఆ తప్పును ఇప్పటి ప్రభుత్వంపై వృధా చెల్లి జీవో 49 తీసుకువచ్చారని మోసపూరిత మాటలు అంటున్నాడు.ఇది టిఆర్ఎస్ పాలనా కాదని ప్రజా పాలన అని గుర్తు చేశారు. దీనికి ఉదాహరణ జీవో 49ను నిలిపివెత అన్నారు. బీజేపీ బిఆర్ఎస్ నాయకులు ఆదివాసులను మధ్యన పెట్టి రాజకీయాలు చెయ్యడం సరికదాని ఆదివాసుల జోలికి వస్తే తాను చూస్తూ ఊరుకోకని బీజేపీ పార్టీ నాయకులకు హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్లె ప్రజలకు మధ్య పెడుతూ రాజకీయాలు చేస్తున్నారని ప్రజల పై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వనికి ఒప్పించి జీవో గజిట్ ఆపాలని సవాల్ విసిరారు.2023 లోనే కేంద్ర బీజేపీ ప్రభుత్వం అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ఇంటర్ నేషనల్ టైగర్ జోన్ ఏర్పటు చెయ్యాలని నిర్ణయించి మే 30వ తేదీన ఆమోదించ్చిందని గుర్తు చేశారు.ఎమ్మెల్లే పాల్వయి ఇక్కడ నిరాహార దీక్ష చెయ్యడం కాదు ప్రధాని మోడీ ముందు, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డ, కేంద్ర మంత్రి అమిత్ షా ముందు చెయ్యాలని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్లే పాల్వాయి హరీష్ బాబు కు ధైర్యం ఉంటే జిఓ 49 గజిట్ ఆపాలని లేని పక్షంలో ఎమ్మెల్లే పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించే గోతులకు జైళ్లకు పంపే ఎమ్మెల్లే ఆదివాసులకు నాయ్యం చేస్తాడంటే ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు. రాష్టం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండే వరకు జిఓ 49 అమలు కాదన్నారు.ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్లే పాల్వయి హరీష్ బాబు ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. క్షమాపణ చెప్పాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, ఆదిలాబాద్ జిల్లా అదివాసి కాంగ్రెస్ చేర్మెన్ సేద్మకి ఆనంద్ రావు. మాజీ జెడ్పి చైర్మన్ గణపతి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి మాజీ. కౌన్సిలర్లు. షబ్బీర్. హుస్సేన్. పట్టణ మైనారిటీ నాయకులు యూసుఫ్ ఖాన్ కాంగ్రెస్ నాయకులు శరత్ ముదిరాజ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# 200 కోట్ల మంది మహాలక్ష్మిలు ప్రయాణం

- **హై స్పీడ్ లో ఉచిత బస్సు..!**
- **వారికోసం అయిన ఖర్చు రూ. 6,700 కోట్లు**
- **మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్టు సమత ప్రకాష్ తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న



ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ సమత ప్రకాష్ గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీ యమన్నారు. ప్రతి మహిళా నెలకు రూ. 45 వేల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహిం చనున్నట్టు తెలిపారు. .. మహిళా ప్రయాణీకుల తోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అను భవాలను పంచుకోవా లన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతి తో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు.18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు అంటూ మహేశ్వరం ఆర్టీసీ బస్టాండ్ లో కూడా సంబరాలు ఏర్పాటు కార్యక్రమానికి హాజరవు తానని మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025


# పథకాలను సద్వినియోగం చేసుకోండి-సిర్పూర్ ఎమ్మెల్యే

- **కళ్యాణలక్ష్మి, షాదీ. ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాలను సద్వినియోగం చేసుకోండి. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 23 :** పెంచికల్పేట్.మండల కేంద్రంలోని రైతు వేదికలో జూలై 23 రోజు. నా. 33 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కులను ఆడపిల్లల. పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఏ సమస్య ఉన్న తనకు కానీ, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పుష్పలత, అగ్రికల్చర్ ఆఫీసర్ మనీషా, జూనియర్ అసిస్టెంట్లు విజయ్, మారుతి, నారాయణ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, భాజపా మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్, ఘనపురం నాగేష్, మాజీ ఎంపీటీసీలు అన్నం గణపతి, భీమయ్య, భాస్కర్, నానయ్య, ప్రభాకర్, మహేష్, శ్రీనివాస్, అనంత్ రావు, నరేష్, సుధాకర్, సంతోష్, సాయి, పురుషోత్తం, శేఖర్, శంకర్, హరీష్, వెంకన్న, శోభన్, శ్రీకాంత్, భుజంగరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి- ప్రమాదాలను నివారించండి

- **భారీ వర్షసూచనతో ప్రజలకు కిచ్చెన్న పలు సూచనలు.**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ప్రజల అప్రమత్తతే ప్రమాదాల నివారణకు ఆయుధ మన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున్న ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైతేనే ఇళ్లలోంచి బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు కేఎల్ఆర్.ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా, మున్సిపల్, పోలీస్ శాఖలు నిరంతరం వాతావరణశాఖ సూచనలు పాటిస్తూ... ముంపు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉన్నారని... అత్యవసర పరిస్థితుల్లో వారి సేవలు వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం లో కురుస్తున్న భారీ వర్షాలకు కొన్ని కాలనీలు జలమయం అయ్యే సూచనలు ఉన్నాయని అందువల్ల కాంగ్రెస్ శ్రేణులు వాన బాధితులకు అండగా ఉండాలని లక్ష్మారెడ్డి కోరారు. అధికారులతో నిరంతరం వర్ష ప్రభావంపై ఫోన్లో మాట్లాడారు. ముఖ్యంగా చిన్నారులు విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలి. నిత్యవసరాల కొరత, వృద్ధులకు మందుల కొరత లేకుండా కుటుంబ సభ్యులు సహకరించాలని కిచ్చెన్న సూచించారు. పంట నష్టపోయిన రైతులకు... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలకు బయపడకుండా జాగ్రత్తగా ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.

# సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతిలోని యూత్ హాస్టల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం విభాగం వారు సమాచార హక్కు చట్టం- 2005 పైన మహిళా సంఘం సభ్యులు, మహిళలకు, రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విభాగం లో ఉన్నటువంటి ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవాలి అనుకున్న వారు సమాచార హక్కు చట్టం – 2005 నిబంధనల ప్రకారం వారు చలానా కట్టి తగు సమాచార నిమిత్తం అప్లికేషన్ దాకల్ చేసుకున్న వారికి 30 రోజులలోపు వారికి కావాల్సిన సమాచారాన్ని వారికి పోస్ట్ ద్వారా గాని లేదా సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా గాని సమాచారం అందించడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ .షణ్ముగం వివరించారు. ఈ సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం ఎలాంటి సమాచారం అయినా కూడా సంబంధిత డిపార్ట్మెంట్స్ లలో మనం చలనా కట్టి మనకు కావలసిన సమాచారాన్ని 30 రోజుల లోపు తెలుసుకోవచ్చు అని ఈ చట్టం ప్రాముఖ్యత గురించి మహిళా సంఘం సభ్యులకు, మహిళలకు, రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన ఒక రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారికి పూర్తిస్థాయిలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# జీవో 49 తాత్కాలిక నిలుపుదలకు హర్షం

- **జీవో49 శాశ్వత రద్దు కొరకు పోరాడుదాం.జీవో 49.రద్దు పోరాట కమిటీ**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 23 :** బుధవారం 23 జూలై .స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ , కాగజ్ నగర్ లో జీవో 49 రద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో. పత్రిక సమావేశం. జరిగింది. కాగజ్ నగర్ ఆసిఫాబాద్ నియోజకవర్గాల పరిధిలోని 339 గ్రామాలు మూడు లక్షల 65 వేల ఎకరాల పంట భూములు, చెరువులు, కుంటలు ఇండ్లు వ్యవసాయం జీవించే హక్కును కోల్పోతున్న ఆదివాసీలు ,దళితులు రైతులు ఉద్యోగస్తులు కార్మికులు సమస్త ప్రజానీకం గత నెలన్నర రోజులుగా జీవో 49 ని రద్దు చేయాలని పోరాడుతున్న నేపథ్యంలో ఈ జీవో 49 ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 21 జులై 2025 న తాత్కాలికంగా నిలుపుదల చేయడాన్ని జీవో 49 రద్దు పోరాట కమిటీ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం. చేస్తున్నది .అలాగే 21 జూలై 2025నాడు బందులో పాల్గొన్న సమస్త ప్రజానీకానికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. జీవో 49 ని తెలంగాణ ప్రభుత్వం తాత్కాలికం గా నిలుపుదల చేసింది కానీ ఈ జీవో 49 ని పూర్తిగా రద్దు చేసేంతవరకు ఈ పోరాటం ప్రజాస్వామికంగా కొనసాగిస్తాం. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 30 మే 2025 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ 49 జీవోను ఇప్పుడు తాత్కాలిక నిలుపుదల వల్ల సమస్య ఆగిపోదు ,రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నూతన చట్టాలను రద్దుచేసి మరో మార్గంలో తెచ్చిన విధంగానే బిజెపి కేంద్ర ప్రభుత్వం.అమలు చేసే అవకాశం ఉంది .దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.కావున మొత్తంగా ఈ జీవో 49 శాశ్వతంగా రద్దు చేసేంతవరకు ఈ పోరాటం కొనసాగిస్తామని ఈ పోరాటంలో ఇప్పటివరకు పాల్గొన్న వామపక్ష పార్టీలు పలు రాజకీయ పార్టీలు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు విద్యార్థి రైతు సంఘాలు మేధావులు హక్కుల సంఘాలు ఈ 49 జీవోను రద్దు చేసేంతవరకు అండగా నిలబడాలని జీవో 49 వ్యతిరేక పోరాట కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. పాల్గొన్నవారు సోయం చిన్నయ్య జీవో 49 వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్.తలండి మధుకర్ కో కన్వీనర్ జీవో 49 వ్యతిరేక పోరాట కమిటీ.అల్లి రాజయ్య,అధ్యక్షుడు ప్రజాసంఘాల ఐక్యవేదిక కూషన రాజన్న సిపిఎం పార్టీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ సిపిఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జ్దుర్గం ఇస్తారు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కే సారంగపాణి ఎస్ పి ఎం కార్మిక నాయకులు మాదన కుమారస్వామి పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు

# తుడా చైర్మన్ ని అభినందించిన అసెంబ్లీ స్పీకర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు.. ఇటీవల తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా పరిధిలోని తొమ్మిది నియోజకవర్గాలలోని 700 పైగా గ్రామపంచాయతీ కార్యదర్శులకు తుడా అప్రూవల్స్ అనుమతులు, అక్రమ లేఔట్స్, అక్రమ భవన నిర్మాణాలు గుర్తింపు తదితర అంశాలపై శిక్షణ,అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు తుడా చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలానే కష్టపడి పని చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.

# ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువు

**విద్యుత్ శాఖ ఉద్యోగిపై కాంగ్రెస్ నాయకుడి దాడిని ఖండిస్తున్నాం**

**బీఎస్పీ జిల్లా నారాయణపేట అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్**



**నేటి సాక్షి, నారాయణపేట,జూలై 23 :** కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువైందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా,ధన్వాడ మండలంలో కొండాపూర్ గ్రామంలో పని చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగి సాయి రెడ్డిపై కాంగ్రెస్ నాయకుడి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు కనీస రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు.జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను అధికారం పేరుతో వేధించినా దాడులు చేసినా బీఎస్పీ ఊరుకోదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బీఎస్పీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

# దేవస్థానం వద్ద అభివృద్ధి పనులకు మంత్రి, ఎమ్మెల్యే భూమి పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్న చింతకుంట మండలం కురుమూర్తి దేవస్థానం వద్ద గాలిగోపురం ముందు 75 లక్షల నిధులతో పి ఈ బి షెడ్డు, దాసంగాల షెడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణాలకు బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం 34 లక్షల నిధులతో కురుమూర్తి దేవస్థానం వద్ద శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం నిర్మించిన 200 కేఎల్ వాటర్ సంపును కూడా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన మంత్రి తో పాటు ఎమ్మెల్యేలకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బుగ్గారం మండల ప్రజలకు విజ్ఞప్తి

**ఎస్సై సతీష్**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం పోలీస్ వారి సూచనలు భారీ వర్షాల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఉండండి మీ గ్రామంలో నీటి ముంపు ప్రమాదం ఉన్నచో, పోలీస్ లేదా రెవెన్యూ అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలి మట్టితో చేసిన ఇళ్లు లేదా బలహీన గోడలు ఉన్న ఇళ్లలో నివసించకూడదు నీటిలో నడవవద్దు వర్షం వల్ల రోడ్లపైకి వచ్చే ప్రవాహాలకూలో నడవడం ప్రమాదకరం. కరెంటు వైర్లు, ఓపెన్ మాన్హోల్స్ ఉండే అవకాశం ఉంది వెళ్ళవలసిన పని ఉంటేనే బయటకి వెళ్లాలి విద్యుత్ ప్రమాదాల నుంచి జాగ్రత్త ఏదైనా కరెంట్ తీగ నేలపై పడిపోయినట్లయితే దానిని తాకవద్దు, వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వండి చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచండి పిల్లలు వర్షపు నీటిలో ఆడేలా చూడకండి వృద్ధులను మరియు పశువులను ఎత్తైన ప్రదేశాల్లోకి తరలించండి ప్రమాద పరిస్థితుల సమాచారాన్ని తెలియజేయండి చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి.చెట్టులు లేదా కరెంట్ పోల్స్ పడినట్లయితే సమాచారం ఇవ్వండి తరలింపు సూచనలకు సహకరించండి పోలీసు వారు ఇచ్చే తరలింపు సూచనలు ఖచ్చితంగా పాటించండి తప్పనిసరి అవసరాల సరఫరా ఔషధాలు, నీరు లాంటివి తీసుకొని సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి.వాహనాలు రోడ్లపై నిలుపకండి నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో వాహనాలు పార్క్ చేయకండి ట్రాక్టర్, ఆటో, బైక్ తప్పనిసరి అయితే ఉపయోగించకండి వదంతులను నమ్మవద్దు అసత్య వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయవద్దు అని బుగ్గారం ఎస్సై సతీష్ తెలిపారు

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**వొడితల ప్రణవ్**



**నేటి సాక్షి హుజూరాబాద్ :** మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హుజురాబాద్ లోనీ అన్ని మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని,దానికి సంబంధించి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసుకోవాలని, వర్షాకాలం వలన విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున ,ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని సూచించారు.బుధవారం రోజున 5 మండలాల ఎంపీడీవోలు, 2 పట్టణాల కమిషనర్ లతో మాట్లాడి తగిన సూచనలు చేశారు.రైతులు వ్యవసాయానికి వెళ్ళే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని,కరెంట్ స్తంభాలు ఇతరత్ర సరి చూసుకోవాలనీ కోరారు.

# కోరుట్ల డిపోలో మహాలక్ష్మి సంబరాలు




**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఈ మేరకు మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంపై రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుతున్నట్లు వైస్ చైర్మన్ & ఎండి తెలిపినారు. ఎం.డి ఆదేశాల మేరకు కోరుట్ల డిపోలో బుధవారం మహాలక్ష్మి సంబరాలు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు మరియు విద్యార్థులు మరియు కూరగాయలు అమ్మే మహిళలు ను సత్కరించి వారికి బహుమతులు అందజేయడం జరిగిందని,అలాగే విద్యార్థులతో మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. అందులో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే మహిళలు మహాలక్ష్మి పథకంపై వారి యొక్క సందేశాన్ని చాలా చక్కగా వారి మాటల్లో వివరించారు. కోరుట్ల డిపో మేనేజర్ మనోహర తెలిపినారు . ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల డిపో మహిళా ఉద్యోగులు మరియు ఆఫీస్, ట్రాఫిక్, గ్యారేజ్, సూపర్వైజర్ లు, సెక్యూరిటీ సిబ్బంది మరియు బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు

# అప్రమత్తంగా ఉండండి-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 23 :** కొమురం భీం.ఆసిఫాబాద్ జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి లో లెవెల్ బ్రిడ్జిలను దాటే ప్రయత్నం చేయవద్దు, అత్యవసరమైతే డయల్ 100 కు లేదా 8712670551 నెంబర్ ని సంప్రదించండి జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఎస్పి వెల్లడి రాష్ట్రంలో వారం రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో మరియు ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా .ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్. తెలియజేశారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, జలాశయాలు,చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని అన్నారు. శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, నీరు నిల్వ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, వాటర్ ఫాల్స్ లాంటి ప్రాంతాలను సందర్శించవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డి డి ఆర్ ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా పాలన యంత్రం, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, రెస్క్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 లేదా 8712670551 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పి .విజ్ఞప్తి చేశారు.

# పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది

**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**




**నేటిసాక్షి,నారాయణపేట, జులై 23. ( ఇమామ్ సాబ్ ) :** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని, పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యత పెరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలియజేశారు. బుధవారం జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో ఆర్మూడ్ రిజర్వు విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన రవి, బాలు నాయక్ లు బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారినీ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు పట్టీలు పెట్టీ అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రియాజ్ హూల్ హాక్, ఆర్ ఐ నరసింహ పాల్గొన్నారు.

# నా బిడ్డకు ప్రాణం పోయండి:తల్లిదండ్రుల ఆవేదన



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా నారాయణవనం మండలం నాగి లేరు గ్రామానికి చెందిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తన బిడ్డ మురళి (8) కి ప్రాణం పోయాలని బాధిత తల్లిదండ్రులు చెంగమ్మ దేశయ్యలు మీడియా ముందు కన్నీరు పెట్టారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత కొన్ని రోజులుగా తన బిడ్డ క్యాన్సర్ వ్యాధికి గురై కొట్టుమిట్టాడుతున్నాడని బాధపడ్డారు. మొదటగా బిడ్డ అనారోగ్యం కారణంగా రుయా హాస్పిటల్ లో చూపించడం జరిగిందని తెలిపారు.ఆరోగ్య తీవ్రతను పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం సిమ్స్ కు రెఫర్ చేశారన్నారు. సిమ్స్ లో తన బిడ్డకు కొన్ని పరీక్షలు చేయగా అందులో బ్లడ్ క్యాన్సర్ అని దీని టెస్టులకే 40 వేలు అవుతుందని సూచించారని వాపోయారు.. అంతేగాక బిడ్డకు శస్త్ర చికిత్సతో పూర్తిగా నయం కావాలంటే మరో 20 లక్షలు ఖర్చు అవుతుందని సూచించారని తెలిపారు చాలీచాలని జీవితాలతో బతుకులు వెళ్లదీస్తున్న తమ వద్ద అంత డబ్బు ఖర్చు పెట్టే స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. దయాహృదయులైన దాతలు సహకరించి తగిన ఆర్థిక సహాయం అందించి తమ బిడ్డ ప్రాణాలను కాపాడాలని కన్నీటి పర్యాయంతమయ్యారు.సహాయం అందించే దాతలు ఈ సెల్ నెంబర్ కు సంప్రదించి .అకౌంట్ నెంబర్ ను పరిశీలించి. సహాయం అందించాలని వేడుకున్నారు.. సెల్ నెంబర్. 7780253548, అకౌంట్ నెంబర్ 071401000060434, IFSC code : IOBA0000714

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారిని అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిన కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని వైఎస్ఆర్ సీపీ స్టేట్ పంచాయతి రాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మండల వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు పప్పిరెడ్డి అమర్నాథ్ రెడ్డి మరియు పప్పిరెడ్డి మని మోహన్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైఎస్ఆర్ సీపీ పోరాటాలు చేస్తోందన్న అక్కసుతో ప్రజా సమస్యలను పక్క దారి పట్టించేందుకు ఇటువంటి అరెస్టులకు ప్రభుత్వం పాల్పడుతుంది అన్నారు. లిక్కర్ స్కాం అనేది జరగలేదని కావాలనే ప్రభుత్వంతప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తోందన్నారు. మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. ప్రజల తరుపున మన ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు వైసిపి నాయకులు ఎప్పుడూ పోరాటం చేస్తునే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి నాయకులు రామాపురం మండలం యూత్ లీడర్ అయోధ్య పురం పవన్ కుమార్ రెడ్డి గాలివీడు ప్రవీణ్ కుమార్ రెడ్డి మజ్జిగ పాల్ రెడ్డి నర్సిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆర్ఎంపీ డాక్టర్ రామాపురం రమణ అయోధ్య పురం రథసారథి అంజి వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యను పాల్గొనడం జరిగింది

# కౌకుంట్లలో 30 పడకల ఆసుపత్రికి భూమి పూజ

**హాజరైన మంత్రి, ఎమ్మెల్యే**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి మరియు గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిలు భూమి పూజ చేశారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో కూడా వారు పాల్గొని విద్యార్థులకు చెస్ బోర్డ్ లను అందజేశారు. అలాగే కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో కూడా మంత్రి, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025



# పేద ప్రజల ఆశాజ్యోతి సుగవాసి పాలకొండ్రాయుడు

- **టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** పేద ప్రజల గుండెచప్పుడు,ప్రజానాయకుడు, పెద్దాయనగా పిలిపించుకున్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు బుధవారం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామం ఒదివేడు బలిజపల్లెలో స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను స్థానిక ప్రజలు, నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బలిజపల్లె ప్రజల ఆహ్వానం మేరకు హాజరైన ప్రసాద్ బాబు స్థానిక ప్రజలతో కలిసి స్వర్గీయ మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజవర్గంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పెద్దాయన పాలకొండ్రాయుడు రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచారన్నారు.పాలకొండరాయుడు గారితో తమకున్న అనుబంధాన్ని బలిజపల్లె ప్రజలు పాత రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి వేసిన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్లి బడుగు,బలహీన వర్గాలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఏ అవసరం వచ్చినా నేనుంటానంటూ భరోసా కల్పించారు.

# గులాబీ గూటికి కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 23 :** జూలై 23 నాడు హైదరాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో సిర్పూర్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ అర్షద్ హుస్సేన్, మాజీ కౌటాల ఎంపిపి బుసార్కర్ విశ్వనాథ్, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు వందలాది మందితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో, నియోజకవర్గం నుండి ఈ చేరికలు ప్రాధాన్యం సంతర్చుకున్నాయి.నియోజకవర్గ నాయకులతో మాట్లాడిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని తెలిపారు. త్వరలోనే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం వస్తానని, బహిరంగ సభ నిర్వహించు కుందామని తెలిపారు. డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్య మన్నారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి, కాంగ్రెస్ మోసాల నుండి మన తెలంగాణ ప్యజలను మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే బిఆర్ఎస్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, నక్క మనోహర్, నవీన్, మండల కన్వీనర్లు ముస్తాఫిజ్, షాకిర్,బండు పటేల్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో విద్యుత్ సౌధను జయప్రదం చేయండి

- **యు ఇ ఇ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. వి రమణ**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :**రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలనీ,2022 పి ఆర్ సి అరియర్స్ ను వెంటనే కార్మికులకు ఇవ్వాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. వి రమణ, యు ఇ సీ డ బ్ల్యూ యు డిస్కమ్ అధ్యక్షుడు కె. సుబ్రహ్మణ్యం రాజు లు పేర్కొన్నారు.బుధవారం స్థానిక కాలనీ లోని యస్ యన్ కాలనీ లోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఆగస్టు 7న చలో విద్యుత్ సౌధ విజయవాడ గొడపత్రాలను కార్మికులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశం లో యునైటెడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు నగేష్ గౌడ్ కార్యదర్శి డి. శ్రీనివాసులు రెడ్డి యూనియన్ నాయకులు రామాంజులు రెడ్డి ఖాదర్ భాష, విశ్వనాథ్, రామాంజులు, రామచంద్ర, జగన్, గజానాయుడు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు నూతన మండల సమన్వయ కమిటీ ఎన్నిక

- **ఓబులవారిపల్లె మండలం సిఐటియు నూతన మండల సమన్వయ కమిటీ ఎన్నిక**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, సిఐటియు నూతన మండల సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ప్రకటించారు. బుధవారం సాయంత్రం మంగంపేట, చెన్నకేశవ గుడి వద్ద, సిఐటియు సమన్వయ కమిటీ సమావేశం, రాధా కుమారి అధ్యక్షతన, జరిగినది. ఈ సమావేశానికి, ముఖ్య అతిథులుగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి, ఎస్ శ్రీలక్ష్మి, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సిఐటియు, నాయకత్వం దేశ స్వాతంత్ర ఉద్యమంలోనూ, స్వాతంత్రానంతరం కూడా, కార్మికులహా హక్కులు కోసం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఐక్యత ,పోరాటం, నినాదంతో, సిఐటియు 1970లో ఏర్పడిందన్నారు. కుల మతాలకతీతంగా, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు తొలగిస్తుందన్నారు. పెట్టుబడు దారుల ప్రయోజనం కోసం, కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు, పనిగంటల పెంచుతున్నారన్నారు. కనీస వేతనాలు, అమలు చేయడం లేదన్నారు, స్కీంవర్కర్లను, అంగన్వాడి ఆశ, ఆనిమేటర్లు, మధ్యాహ్న భోజనం, గౌరవ వేతనం పేరుతో ప్రభుత్వాలు దోపిడీ చేస్తున్నా యన్నారు.హావీరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం, ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలన్నారు, అంగనవాడి, వీఆర్ఏల వేతనాలు పెంచాలన్నారు. అసంఘటిత కార్మికులకు, సమగ్ర చట్టం చేయాలన్నారు. బరైటీస్ సబ్సిడీ కింద ముడిసరికిచ్చి మూసివేసిన, బరైటీస్ మిల్లులు తెరిపించాలన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. మండలంలో ఉద్యోగులు కార్మికులు, సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు, మండల సమన్వయ కమిటీ, కన్వీనర్ గా, నాగిపోగు పెంచలయ్య, కో కన్వీ

# ప్రాణాలు కాపాడిన పోలీసులు,అధికారులు

**అభినందించిన జిల్లా.ఎస్పీ**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 23 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బెజ్జూరు మండల కేంద్రం లో నిండు ప్రాణాలు కాపాడిన అధికారులు మరియు పోలీసులు.వాగు ఆవలి వైపు ఉన్న స్మశాన వాటికలో చిక్కుకున్న మతిస్థిమితం లేని వ్యక్తిని బెజ్జూర్ గ్రామస్తుల సహాయంతో కాపాడిన పోలీసులు వ్యక్తి ప్రాణాలు కాపాడిన గ్రామస్తులను, పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ బెజ్జూర్ మండల కేంద్రం లో మతిస్థిమితం కోల్పోయిన ఒక వ్యక్తి గత ఆరు నెలల నుండి ఒక స్మశాన వాటిక పరిసరాల్లో తిరుగుతూ ఉంటున్నాడు ఈ క్రమంలో ఈరోజు కురిసిన భారీ వర్షాలకు అక్కడి వాగు కు భారీగా వరద నీరు చేరడంతో అతడు అక్కడే ఉండిపోయాడు. పరిస్థితిని గమనించిన కౌటాల సిఐ ముత్యం రమేష్, ఎమ్మార్వో మోహన్ రావు, బెజ్జూర్ ఎస్సై సార్తజ్ పాషా లు అక్కడి గ్రామస్తులు మరియు పోలీసుల సహాయంతో అతన్ని కాపాడారు

# ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓతో ఎంపీ గురుమూర్తి భేటీ

**తిరుపతి నుండి కువైట్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు కోరుతూ**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి విమానాశ్రయం నుండి కువైట్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభానికి సంబంధించి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓ శ్రీ అలోక్ సింగ్ గారితో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తిరుపతి విమానాశ్రయం యొక్క వ్యూహాత్మక ప్రాధాన్యతను, అలాగే రాయలసీమ ప్రాంతం నుండి గల్ఫ్ దేశాలలో వలస కార్మికులు ఎక్కువగా ఉండటం గురించి ఆయనకి వివరించారు. తిరుపతి నుండి నేరుగా కువైట్‌కి వెళ్లే విమానం నడిపితే గల్ఫ్ వలసదారులకు ఎంతో ఉపశమనం లభిస్తుందని, దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చు తగ్గుతాయని ఆయనకి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ విజ్ఞప్తికి శ్రీ అలోక్ సింగ్ గారు సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

# భారాస పార్టీ విస్తృతస్థాయి సమ్మేళన సమావేశం జెండా ఆవిష్కరణ

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షులు డిల్లి .గణేష్ అధ్యక్షతన పార్టీ జెండా అవిస్కరించుకోని భారాస పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాబోయే స్థానిక ఎంపీటీసీ,జడ్పీటీసి స్థానాలను కైవసం చేసుకోవడానికి ప్రతీఒక్కరం పార్టీని బలోపేతం చేయాలని కోరడం జరిగింది.అధేవిదంగా గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రైతులకు సకాలములో రైతు బంధు రైతు భీమా చెరువుల నిండా నీళ్లు 24 గంటల కరెంట్ అందివ్వడం జరిగింది.కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చకుండా కాలక్షేపం చేస్తు,ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతు బెధిరింపులకు పాల్పడుతు ,నిజాలు తేలియనీయకుండ ప్రజలను మోసం చేస్తున్నట్టువంటి ఈ పార్టీకీ తగిన బుద్ధి చెప్పి ఈ స్థానిక ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో స్థానిక నాయకులు, బుగ్గారం మండల మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గోనడం జరిగింధి.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
గురువారం
24 జూలై 2025

# కువైట్ లో ఖాసీంపేట గ్రామ వాసి గుండె పోటు తో మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకోలు



**నేటిసాక్షి,గన్నేరువరం( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిధిలోని ఖాసీం పేట గ్రామానికి చెందిన బత్తుల సాగర్ గుండె పోటుతో కువైట్ లో మృతి చెందాడు.బతుకు దెరువు కోసం మూడు సంవత్సరాల క్రితం కువైట్ కు వెళ్లి కార్పెంటర్ హెల్పర్ గా పనిచేస్తున్నాడు.ఇటీవల రెండు నెలల క్రితమే స్వగ్రామం వచ్చి తిరిగి వెళ్లాడు.ఈ నెల 22 న. గుండె పోటుతో మృతి చెందాడని సాగర్ కుటుంబ సభ్యులకు స్నేహితులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. అతడికి బార్య సరవ్వ ఒక కూతురు ఉంది.కుటుంబం జీవనం కోసం కువైట్ కు వెళ్లి నట్లు కుటింబీకులు తెలిపారు.ఇంటికి పెద్ద దిక్కు గా ఉన్న అతడు చనిపోవడంతో ఆ కుటింబీకులు దీన స్థితిలో ఉన్నారు మృతిదేహం కోసం ఎదురు చూస్తున్నారు.

# మడేలేశ్వర స్వామి బోనాలు



**నేటిసాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** మండలం లోని గునుకల కొండాపూర్ లో బుధవారం రజకులు తమ ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని నుండి డప్పు చప్పులతో ఊరేగింపుగా బోనాలతో బయలుదేరి పటేల్ చెరువు కట్ట వద్ద గల మడేలేశ్వర స్వామి గుడి వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పించారు. తమను రక్షించాలని మడేలయ్యను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి అనిల్ లింగంపల్లి సమ్మయ్య లింగంపల్లి బాల లింగయ్య లింగంపల్లి హరీష్ లింగంపల్లి అంజి లింగంపల్లి రాకేష్ పొన్నాల మధు లింగంపల్లి అరుణ్ లింగంపల్లి అరవింద్ లింగంపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులుగౌడ్ తండ్రి మృతి

### హనుమగళ్ళ చంద్రయ్య, ఎమ్మె సత్యనారాయణ నివాళి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ సంగెం ఆంజనేయులు గౌడ్ తండ్రి సంగెం యాదయ్య గౌడ్ (85) అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమ గళ్ళ చంద్రయ్య,ఎమ్మె సత్యనారాయణ గురువారం వారి స్వగ్రామానికి చేరుకుని యాదయ్య గౌడ్ మృతదేహానికి పుష్పాంజలులు సమర్పించి నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,ఈ విషాద సమయంలో తమ పూర్తి సంఘీభావం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కర్ణప్ప, మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,జలాకృష్ణ ఎమ్మె అజయ్,కుమ్మరిగూడెం పాండు,ఎమ్మె వెంకటయ్య,జామకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండల స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్

### మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షులు యాదేశ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల నాయకులకు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా శాఖ పిలుపు మేరకు స్థానిక సంస్థల ఎన్నికల యొక్క మండల వర్కుషాప్ రేపు మధ్యాహ్నం 12:30 పీఎం గంటలకు అమీర్ పేట్ బస్వా జంగయ్య ఫంక్షన్ హాల్ యందు నిర్వహించబడుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ అందేలా శ్రీరాములు యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, కిసన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్, మండల ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మండల ఎన్నికల కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, మరియు రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారు. కావున ఇట్టి కార్యశాలకు మండలం లో ఉన్న రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నాను.యదేశ్ బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు

# మీడియాపై దాడులు మంచి సంస్కృతి కాదు

- జర్నలిస్టులు లేకుంటే పార్టీలు లేవు... నాయకుడు లేడు
- మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.. షాద్నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాషా (కే పి) షాద్నగర్ లో.. వార్తలు ఉన్నది ఉన్నట్టు రాస్తుంటే.. కొంతమంది దుండగులు.. వాహనం ధ్వంసం చేయడం అద్దాలు పగలగొట్టడం.. మంచి చర్య కాదని.. సీనియర్ జర్నలిస్ట్ స్టిక్కర్ శ్రీకాంత్ తెలియజేస్తూ.. జర్నలిస్టులు లేకుంటే పార్టీలు వెలుగులోకి రావు.. జర్నలిస్టులు లేకుంటే నాయకులు పుట్టరు.. అలాంటి జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు ప్రశ్నించారు. జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనలో షాద్ నగర్ లో.. సీనియర్ జర్నలిస్ట్...తో.. మహేశ్వరం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ భేటీ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వ్యతిరేక వార్తలు రాస్తే చట్టపరంగా వెళ్లాలి.. లేదా పత్రిక పరంగా ఖండించాలి.. అంతే తప్ప అప్రజాస్వామికంగా దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇలాంటి చర్యలను సహించ కూడదని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాలు రాసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ప్రజాసంఘాల ద్వారా అండగా ఉంటామని, వారి తరఫున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేపీ వాహనంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని కానీ జర్నలిస్టులు శాశ్వతం అని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనాలను సహించబోమని నిందితులు ఎవరైనా చట్టపరంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# అక్రమ లేవట్లకు అనుమతులు ఎలా వచ్చాయి?

- జెల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధి బాలాపూర్ గ్రామంలో. సర్వే నంబర్ 2 72. 273. 275. మరియు ఇతర సర్వే నంబర్లలో బాలాపూర్ పెద్ద చెరువులోకి వెళ్లి కాలువ పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా మార్చేశారు మరియు జల్ పల్లి మున్సిపాలిటీ. పాడి షరీఫ్. బడంగ్పేట్ నగర పంచాయతీ పరిధి మామిడిపల్లి ఇదే పరిస్థితి ఇలాంటి అనుమతులు లేకుండా కాలువలు పూడ్చి కబ్జాల గురి చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు మున్సిపల్ నుంచి గాని నగర పంచాయతీ నుంచి గాని.ఎలాంటి అనుమతులు లేకుండా. గతంలో ఉన్న గ్రామపంచాయతీ. సర్పంచ్ సంతకాల అనుమతులతో అక్రమ లేవట్లు చేస్తూ రెండు మూడు ఎకరాలు కొనుగోలు చేసి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కలుపుకొని ఆక్రమిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరియు వాళ్లకు మద్దతుగా రాజకీయ నాయకులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ అక్రమాకులపై కఠినమైన చర్యలు తీసుకొని అక్రమ లేవట్లను మరియు కబ్జాలకు గురి చేసిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని మరియు ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమ లేవట్లను ఆపాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ జల్ పల్లి మున్సిపాలిటీ బడంగ్పేట్ నగర పంచాయతీ. పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వస్తావని. ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బుర్ర రవి మాదిగ. సీనియర్ నాయకులు ముస్కూరి సుధాకర్ మాదిగ. వై యాదగిరి మాదిగ. ఆదిలా అమ్రుష్ మాదిగ. పాల్గొన్నారు

# సాహిత్యంతో సామాజిక ప్రయోజనం

- తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి
- అనర్ఘ కవితానిధి దాశరథి - ఆచార్య పిల్లలమర్రి రాములు.




**నేటిసాక్షి ఉప్పల్ జులై 23 :** మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా తేదీ 22.07.2025 మంగళవారం రోజున తెలంగాణా సాహిత్య అకాడమీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్, తెలుగు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్షర శరధి దాశరథి – దాశరథి సాహిత్య సమాలోచన అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు ఘనంగా జరుగిందని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి , విశిష్ట అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధ్యక్షులు, డా.పిల్లలమర్రి రాములు , ఆత్మీయ అతిథిగా తెలంగాణా భాషా చైతన్య సమితి సంపాదకులు డా .వి.జయప్రకాష్ పాల్గొన్నారు. సాహిత్యం వల్ల కలిగే సామాజిక ప్రయోజనం విద్యార్థులకు చేరేలా రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య సదస్సులకు అండగా ఉండామని ముఖ్య అతిథి తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి పేర్కొన్నారు. అనర్ఘ కవితానిధిగా దాశరథి అని ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విమ-ర్శకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య.చింతకింది.కాశీం డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు,డా.ఎన్ రజిని పాల్గొన్నారు. అక్షరాన్ని అగ్నిధారగా మలచుకొన్న మహాకవి దాశరథి అని కీర్తించారు.అక్షర శరథి దాశరథి పేరున జరుగుతున్నదాశరథి సాహిత్య సమాలోచన సదస్సులకు అధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా.ఎస్ రఘు, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి డా.బాశెట్టి లత , ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్ నుండి డా.కోయి కోటేశ్వరరావు గ వ్యవహరించారు. పత్రసమర్పణ చేసిన ప్రముఖులలో డా.నాళేశ్వరం శంకరం, తెలంగాణా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డా.వి.శంకరయ్య తెలంగాణా రచయితల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డా.తిరునగరి శరత్చంద్ర కవి, దాశరథి సినిమా గీతాలపై పరిశోధకులు, నిజాం కళాశాల, కవులు, రచయితలు, రెండు తెలుగు రాష్ట్రాల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు, కవులు, రచయితలు, పరిశోధక విద్యార్థులు, సాహిత్య అభిమానులు ఉన్నారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మొట్ట మొదటి జాతీయ సదస్సులో సాహిత్య అభిమానులందరూ ఉత్సాహంగా పాల్గొని అక్షర శరధి దాశరథికి శతజయంతి నివాళులు అందించారు. అతి త్వరలో సదస్సులో సమర్పించబడిన వ్యాసాలతో ప్రత్యేక సంచిక ప్రచురించనున్నామని సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ ప్రకటించారు.

# హరిహర వీరమల్లు చిత్రం సక్సెస్ కావాలంటూ అన్నదానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తియపతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం హరిహర వీరమల్లు సక్సెస్ కావాలంటూ జనసేన పార్టీ శ్రేణులు అన్నదానం బుధవారం ఉదయం గ్రూప్స్ థియేటర్ వద్ద అన్నదాన పంపిణి చేశారు. పేదలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నదానం పంపిణి చేశారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యాక విడుదల అవుతున్న తొలి చిత్రం హరిహర వీరమల్లని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు.బుధవారం రాత్రి ప్రీమియర్ షో తో హరిహర వీరమల్లు థియేటర్స్ లో ప్రదర్శన మొదలవుతుందని ఆయన తెలిపారు. గురువారం నుంచి ప్రపంచవ్యాప్తంగా హరిహర వీరమల్లు థియేటర్స్ లో విడుదల అవుతుందని ఆయన చెప్పారు. హరిహర వీరమల్లు భారీ సక్సెస్ సాధించడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, సానే శ్రీనివాస్ రాయల్, బాబ్జీ, కొండా రాజ్ మోహన్, దినేష్ జైన్, రమేష్ నాయుడు, మాధవరావు, శిరీషా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025


# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

- ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా శుభోదయ గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల %ఒ% విత్తనాల దుకాణాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం మహిళా సంఘాలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు.. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.చందుర్తి మండలం రాజకీయంగా ఎంతో తోడ్పాటున అందించిందని తెలిపారు.. నర్సింగాపూర్ గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించానని దానితోపాటు నియోజకవర్గ పరిధిలో 10 సబ్ స్టేషన్లను మంజూరు చేసినట్లు తెలిపారు.2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 84 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు...4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా 6680 మేర కొట్లుమహిళలు అదా అయ్యిందని తెలిపారు..

# మీ స్వలాభం కోసం ఇంతకు దిగజారుతారా..?

- ప్రెస్ అకాడమీ తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు
- టీయూడబ్ల్యూజే పై ఆగ్రహం వ్యక్తం చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు పునఃశ్చరణ తరగతులను నిర్వహించాల్సి ఉండగా ఓ యూనియన్ స్వలాభం కోసం వారి సహకారంతో మిగతా జర్నలిస్టు సంఘాలను తప్పుదోవ పట్టిస్తు ఇంతకు దిగజారుతారా అని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్యలను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా విలేకరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బుధవారం ప్రెస్ అకాడమీ కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు అక్కడికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పునఃశ్చరణ తరగతులను టీయూడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు బ్యానర్ ఏర్పాటు చేయడం పట్ల మిగతా సంఘం నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ డౌన్ డౌన్, ఏకపక్ష నిర్ణయాలు నశించాలి అంటూ జర్నలిస్టులు తమ నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ చైర్మన్ నిర్ణయాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న విలేకరుల పునఃశ్చరణ తరగతులను టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వారి సహకారంతో జరుగుతున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రభుత్వ నిధుల తో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను ఒక యూనియన్ కు ఆపాదిస్తూ ప్రచారం చేసుకోవడం తగదన్నారు. అదేవిధంగా కొంతమంది జర్నలిస్టులను మాత్రమే పిలుచుకొని వారికి అనుకూలంగా ఉన్నవారితో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం ఏమిటని ఫెడరేషన్ నాయకులు సైదులు ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో 1100 మందికి అక్రిడేషన్ కార్డులు ఉండగా కొంతమందిని పిలుచుకొని తరగతిలో ఏర్పాటు చేసుకోవడం అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇలాంటి నిర్ణయాలతో మిగతా జర్నలిస్టుల మనోభావాలను ప్రెస్ అకాడమీ దెబ్బతీయడం సమంజసం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సుమారు 70 మందిని ఎంచుకోవడంలో ఆంతర్యం ఏమిటని మిగతావారు అక్రిడేషన్ జర్నలిస్టులు లేరా వారు శిక్షణ తరగతులకు పనికిరారా అని సైదులు ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో పెస అకాడమీ చైర్మన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చైర్మన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులుతో పాటు రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్, జిల్లా కమిటీ నాయకులు దేవేందర్ నరసింహారెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్, రాజేంద్రనగర్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహ ఆమనగల్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు ఈ ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- పలు గ్రామాలకు నూతన బస్సులు ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు నెరవేరుస్తాం అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్ర మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బుధవారం మిర్యాలగూడ ఆర్ టిసి బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పాల్గొన్నారు. అనంతరం నిత్యం ఉచిత బస్సు ద్వారా ప్రయాణం చేసే మహిళలను, విద్యార్థినులను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూర్యాపేట వయా బొమ్మకల్ మరియు కేశవపురం, దిలావర్పూర్ గ్రామానికి ఏర్పాటు చేసిన మూడు నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని, ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నిత్యం వృత్తి రీత్యా బస్సు ప్రయాణం చేసే ఎంతోమంది మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు ఆసరాగా నిలిచింది అని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రయాణించే విద్యార్థినులకు ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఛార్జీల భారం తగ్గిందని, మిర్యాలగూడ నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన మూడు బస్సులను కూడా ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలి అని అన్నారు. దిలావర్పూర్, కేశవాపురం గ్రామాలకు బస్సు ఏర్పాటు చేయడంలో మన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కృషి కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, ఆర్టీసీ డిఎం, అధికారులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,ఆర్ టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల్ బిజెపి అధ్యక్షుడు మల్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి కార్యశాలలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి పాపారావు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి నర్సగూడెం మల్లారెడ్డి బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి

శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్ గౌడ్ )శంకర్పల్లి :** వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఆయన మాట్లాడారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు సభ్యత్వం కార్యక్రమం

ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవల్లి గ్రామంలో మన ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాల లో పి ఆర్ టి యు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కందుకూరు మండల పిఆర్టియు అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దేవేందర్ , గౌరవ అధ్యక్షులు బ్రహ్మచ్చప్ప , అసోసియేట్ కట్ట గోపాల్ , ధనంజయ , గోవర్ధన్ మరియు రవీందర్ రెడ్డి మా పాఠశాలను సందర్శించి, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మనాయక్ , ఉపాధ్యాయులు శ్రీకాంత్ మరియు భరత్ పాల్గొని సహకరించారు.

# అక్రమ ఇసుక రవాణా

వాహనంపై కేసు



**బెజ్జంకి, నేటి సాక్షి :** మండలంలోని దేవక్కపల్లి పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అశోక్ లేలాండ్ పిక్ అప్ TS 36 TA 2130 గల వాహనం, ఇసుక రవాణాకు సంబంధించిన అవ సరమైన అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నట్టు గుర్తించి, వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని బెజ్జంకి ఎస్ఐ బి. సౌజన్య తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
18
గురువారం
24 జూలై 2025

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

ఏఐవైఎఫ్ కార్యదర్శి దొంతరవేణి మహేష్




**నేటి సాక్షి, బెజ్జంకి:** విద్యారంగ సమస్యల ను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం బెజ్జంకి మండల కేంద్రం లో అఖిల భారత యువజన సమాఖ్య బెజ్జంకి మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లడుతూ ప్రభుత్వ రంగ సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని అలాగే ఇంటర్ కళాశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలి, పెండింగ్ ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, గురుకులాల్లో అశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ఎస్ఈపి- 2020ను తెలంగాణ లో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రొడ్డ చరణ్, వెంకటేష్, సాయి, రాకేష్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్, పెట్రోల్ బంకులపై తనిఖీలు

ఎస్సై బి.సౌజన్య



**బెజ్జంకి, నేటి సాక్షి:** మండలంలోని వివిధ వాణిజ్య స్థావరాలలో బుధవారం బెజ్జంకి ఎస్ఐ బి. సౌజన్య, మండల వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియా లభ్యత, కొరత,రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా ఉండాలని, నిబంధనల ప్రకారం స్టాక్ మరియు విక్రయం జరగాలని స్పష్టంగా సూచనలు అందించారు. అనంతరం పెట్రోల్ బంకులు, చేపల చెరువులు, చలిమెడ ఫీడ్స్ కంపెనీ తదితర చోట్లలో పర్యటన చేశారు. ఈ సందర్భంగా యజమానులకు నిర్దిష్ట ప్రమాణాలు పాటించాల్సిన అవసరం, భద్రత, గిడ్డంగి నిర్వహణపై సూచనలు అందించారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని చూసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా ఎస్పీ ని కలిసిన ప్రొబేషనరి ఎస్.ఐలు.



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిత్తూరు జిల్లా కు కేటాయించిన 8 మంది ప్రొబేషనరి ఎస్. ఐ లు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి పులగుచ్చాలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు ఎస్పీ ప్రొబేషనరీ ఎస్సైలతో మాట్లాడుతూ ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి, విధులను నిజాయితీగా నిర్వర్తించాలి, చట్టపరమైన అవగాహన పెంపొందించుకోవాలి, పోలీస్ డిపార్ట్మెంటుకు గౌరవం తీసుకురావాలి, ప్రజల విశ్వాసం సంపాదించాలి, బాధ్యతాయుతంగా పని చేయాలని సూచనలు చేశారు.

# రానున్నది రామన్న రాజ్యమే

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో..బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రేమ్ కుమార్ గౌడ్ నాయకులతో ప్రేమ్ కుమార్ గౌడ్ ఈ సందర్బంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మరియు హైదరాబాద్ నగర అభివృద్ధి లో కేటీఆర్ పాత్ర వెల్లకట్టలేనిదని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రములో కేటీఆర్ గారు కీలక భూమిక పోషించునున్నారని ఈ సందర్బంగా ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ కు రూ, 2 లక్షల నిధులు మంజూరు



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 23,( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ కు పైప్లైన్ల పనులు తదితర కోసం నారాయణపేట జిల్లా కలెక్టర్, పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో రూ, 2 లక్షల రూపాయలు మంజూరైనట్లు పేట ఎమ్మెల్యే సహాయకులు చిట్టెం మాధవరెడ్డి తెలిపారు. మోడల్ స్కూల్ లో ఏర్పడిన పలు మరమ్మత్తు పనులను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. మోడల్ స్కూల్ దగ్గర యంత్రాలతో పనులు ప్రారంభించారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను 15రోజుల్లో పరిష్కరించాలి

- పార్టీలకు అతీతంగా న్యాయం అందించాలి
- ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ప్రజా సమస్యలపై ప్రజావాణి కార్యక్రమాన్ని మొదటిరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిర్యాదు దారులనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను తెలుసుకొని, ప్రజా పాలన అందించాలని, అన్ని విభాగాల అధికారులను ఒకే వేదికపై తీసుకొని రావాలనే సంకల్పంతో వారంలో ఒకరోజు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తెలియబరిచి, 15 రోజుల్లో ఆ సమస్యని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ తమ సమస్యలను అధికారులకు తెలియ జేయాలనే ఉద్దేశం తో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

- తులం పావు బంగారం, రెండు కార్లు , 2 మోటార్ సైకిల్, 8 స్మార్ట్ ఫోన్ లు స్వాదినం




**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ :** జగిత్యాల రూరల్ కల్లెడ గ్రామం జగిత్యాల మండలంకు చెందిన ఇందూరి శంకరయ్య తండ్రి, లక్ష్మి రాజం ఫిర్యాదు చేశారని తెలిపారు. జగిత్యాల పోలీసు సిబ్బంది అరెస్ట్ చేసిన దోపిడీ దొంగల ముఠా నేరస్తులు A1: తరాల శ్రీకాంత్ బండి శ్రీకాంత్ తండ్రి: రాములు, 36 సంవత్సరాలు, ముదిరాజ్, నివాసం: కల్లెడ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం, జిల్లా జగిత్యాల. A2: చెట్ల మల్లేష్ తండ్రి:గంగాధర్ 24 సంవత్సరాలు ముదిరాజ్, నివాసం: కల్లెడ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం, జిల్లా జగిత్యాల. A3:పాలకుర్తి రాజు డిబ్బిరి రాజు, తండ్రి:రమేష్, 33 సంవత్సరాలు, మున్నూరు కాపు, నివాసం బీరయ్య గుడి కమాన్ దగ్గర హనుమాన్ వాడ జగిత్యాల. A4: బడుసు మురళి తండ్రి: భూమయ్య, 45 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు,నివాసం :సుద్దపల్లి గ్రామం పెగడపల్లి మండలం,జగిత్యాల జిల్లా. A5:ఉల్లెంగుల సతీష్ తండ్రి:యాదయ్య ,45 సంవత్సరాలు, విద్యానగర్ జగిత్యాల %ూ%6: ఏలేటి మోహన్ రెడ్డి తండ్రి: రాజేశ్వర్ రెడ్డి 21 సంవత్సరాలు రెడ్డి, నివాసం లక్ష్మీదేవి పల్లె గ్రామం సారంగాపూర్ మండల్ జిల్లా జగిత్యాల. A7:అన్నారపు రఘు తండ్రి: రాజేశం, 20 సంవత్సరాలు, కులం: కుమ్మరి, నివాసం:రేచపల్లి గ్రామము, సారంగాపూర్ మండల్, జిల్లా జగిత్యాల. A8: బండి మధు తండ్రి: లచ్చన్న, 25 సంవత్సరాలు, ముదిరాజ్ నివాసం:రేచపల్లి గ్రామము, సారంగాపూర్ మండల్, జిల్లా జగిత్యాల. రికవరీ చేసిన ప్రాపర్టీ 1) తులం పావు బంగారం విలువ 50,000/- 2)ఫోన్ పే ద్వారా 1,00, 000/- రూపాయలు, 3) 2 మోటార్ సైకిల్, రెండు కార్లు, 4) 8 స్మార్ట్ ఫోన్ లు ఉన్నాయి. 22-7-2025 రోజున మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కల్లెడ నుండి జగిత్యాలకు అతని యొక్క సొంత పనిమీద వస్తున్న క్రమంలో తరాల శ్రీకాంత్ బండి శ్రీకాంత్ అనే వ్యక్తి ఫోన్ చేసి ఫిర్యాది ని ఎక్కడున్నావని అడిగి తెలుసుకుని బీరయ్య గుడి వద్దకు హనుమాన్ వాడ జగిత్యాలకు రాగానే అక్కడ బండి శ్రీకాంత్, పాలకుర్తి రాజు, చెట్ల మల్లేశం అను ముగ్గురు వ్యక్తులు ఫిర్యాదిని పాలకుర్తి రాజు ఇంటిలోకి తీసుకెళ్లి కొట్టి బెదిరించి అతని వద్ద ఉన్న తులంపావు బంగారం దోపిడీ చేసి మరియు బండి శ్రీకాంత్ ఒక లక్ష రూపాయలు ఫోన్ ద్వారా ఫోన్ పే చేయించుకున్నాడు. తర్వాత 03:00 గంటల నుండి 03:30 గంటల సమయం మధ్యలో బండి శ్రీకాంత్, చెట్ల మల్లేశం, మరో ఇద్దరు వ్యక్తులు ఉల్లెంగుల సతీష్, బడుసు మురళి లు కలిసి TS02EQ3666 గల తెల్ల రంగు కారులో బలవంతంగా సారంగాపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కొట్టి మరల కత్తితో బెదిరించి ఇంకా డబ్బులు కావాలని ఇవ్వకుంటే చంపుతామని కూడా బెదిరించినారు తరువాత బండి శ్రీకాంత్ ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తిని పిలిచి విషయం చెప్పి వచ్చిన డబ్బులు అందరం పంచుకుందామని తెలుపగా ఏలేటి మోహన్ రెడ్డి అను వ్యక్తి అన్నారపు రఘు, బండి మధు అను వారిని పిలిచి విషయం చెప్పగా వారు కూడా అందుకు సరే అని ఒప్పుకుని తర్వాత ఒక టూ వీలర్ బండి TS18- H-1246 పైన కల్లెడ కు వేరే ఇద్దరు వ్యక్తులు వచ్చి తీసుకెళ్ళి ఇంకా డబ్బు బంగారం కావాలని బెదిరించినారు అప్పుడు ఫిర్యాదుదారుడు వాళ్ల యొక్క అమ్మ మీద గల పుస్తెలతాడు తీసుకుని వాళ్లకు ఇవ్వబోతే అట్టి పుస్తెలతాడును వారు తీసుకోక అది అమ్మి డబ్బులు తేవాలని బెదిరించి జగిత్యాలకు వారి యొక్క బైక్ పై కూర్చోబెట్టుకుని వచ్చినారు దానిని అమ్మి టవర్ దగ్గర గల బాలాజీ జువేల్లర్స్ లో అమ్మి డబ్బులు తీసుకుంటుండగా ఫిర్యాది యొక్క బావ అయిన తుమ్మనపల్లి రమేష్ వచ్చి ఆపినారు వెంటనే ఇట్టి విషయం తెలుసుకుని తుమ్మనపల్లి రమేష్ అనునతను ఫిర్యాదుదారుడుని పోలీస్ స్టేషన్ కు తీసుకువెళుతుండగా మళ్లీ ఆపి బెదిరింపులకు పాల్పడినారు. అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి తేదీ:23-7-2025 రోజున పై 8 మంది నిందితులను జగిత్యాల పట్టణంలో TS21F0252 గల కారులో కూర్చుని దోపిడీ చేసిన డబ్బులు పంచుకుందామని మాట్లాడుకుంటుండగా నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్కు రిమాండ్ తరలించనైనదని తెలిపారు. ఈ దోపిడి దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్.ఐ లు సధాకర్, కుమారస్వామి, సుప్రియ, మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించి నగదు బహుమతిని అందజేశారు.

# ఎస్ఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు



**నేటి సాక్షి పాలేరు జూలై 23 :** తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని కూసుమంచి ఎస్ఐ నాగరాజు అన్నారు.. బుదవారం కూసుమంచి మండల కేంద్రంలోని శివారులో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో పలువురు మద్యం తాగి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడారు.. తాగి వాహనం నడపడం నేరం.. తాగి వాహనం నడపడం వలన ఇటీవల ప్రమాదాలు ఎక్కువైయ్యాయి.. తాగి వాహనం నడిపిన వ్యక్తి వలన తనతో పాటు తన నిర్లక్ష్యం వలన మరో అమాయక కుటుంబం కూడా ప్రమాద బారినపడి రోడ్ పాలైతే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు.. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దని హెచ్చరించారు.. ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పాజిటివ్ అని వచ్చని వ్యక్తులపై కనికరం లేకుండా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.. కానిస్టేబుల్స్ శ్రీనివాస్ , సయ్యద్ ,నాగరాజు ,శోభన్ ,రాంబాబు అన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
24 జూలై 2025


# చేర్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- చేర్యాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె.హేమావతి.



**నేటి సాక్షి చేర్యాల :** వైద్య సిబ్బంది మరియు వైద్యేతర సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్. మెడిసిన్ స్టాక్ రిజిస్టర్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చినయ్, ఆస్పత్రిలో మందుల అందుబాటు, సిబ్బంది హాజరు అన్ని సక్రమంగా జరిగి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వర్షాకాలం వ్యాధులు వ్యాపించకుండా చూడాలని అన్నారు. ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయొద్దని, ఆస్పత్రిలో పరిశుద్ధ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి డాక్టర్ సరిగా చూస్తున్నారా లేదా అని తెలుసుకొని వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమై వివిధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటది కాబట్టి ప్రతి ఒక్కరు వేడి చేసి చలార్చిన నీటినే తాగాలని సూచించారు. అలాగే వైద్యం కోసం వచ్చే రోగులకు వారికి ఏ వ్యాధి వచ్చింది. వ్యాధి రావడానికి కారణం ఏమిటో వివరించి వైద్యం చేయాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రభావం చూపే సమయమని ప్రజలు అప్రమత్తంగా ఉండి వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలని, కాచి చల్లారిన నీటిని త్రాగాలని, చేర్యాల ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యులు అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు తప్పకుండా వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి ఆస్పత్రి నిర్మాణం పూర్తయినందున మెయిన్ రోడ్ నుండి ఆస్పత్రి వరకు అప్రోచ్ రోడ్డు, ఆస్పత్రి ఆవరణలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇప్పటివరకు నిర్వహిస్తున్న ఆసుపత్రిలోని పరికరాలను కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసి వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి డాక్టర్ ను మరియు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో విద్యార్థులు లేకపోవడానికి కారణం విద్యార్థి సంఘాల బంధు పిలుపుతో పాఠశాలకు హాజరైన విద్యార్థులను ఉదయం ఇంటికి పంపించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఆగ్రో రైతు సేవ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ రిజిస్టర్ నుఅనంతరం గోడౌన్ లో ఎరువుల లభ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు తెలియ జేయాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధిక మరియు ఏవో యోగేశ్వర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆస్పత్రి వైద్యులు దామోదర్, చేర్యాల తాసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ఆసుపత్రి నిర్మాణానికి అసలు సంబంధమే లేదు!

- బీ ఆర్ ఎస్ హయాంలోని ఆసుపత్రికి ఆయన గొప్పతనమేంది?
- ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి నిజం కాదా?
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎందుకు ఓపెన్ చేయడం లేదు?
- ఆసుపత్రి సందర్శనలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ధ్వజం




**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్) :** ప్రభుత్వ 30 పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణానికి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 30 పడకల సామాజిక ఆసుపత్రికి బీజం పడిన మాట నిజం కదా? అని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును ముక్కు సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తి చేసుకుని అసెంబ్లీ సాధారణ ఎన్నికల అనంతరం ప్రారంభమైనంత మాత్రాన కర్త, కర్మ, క్రియ నేనే అని చెప్పుకోవడం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకే దక్కిందని ఏద్దేవా చేశారు. అప్పటి ఎమ్మెల్సీగా ఉండి కనీసం లక్షెట్టిపేట వైపు కన్నెత్తి చూడని ప్రేమ్ సాగర్ రావుకు ఈ ఆసుపత్రి నిర్మాణంతో ఎలాంటి సంబంధం లేదని నొక్కి చెప్పారు. అప్పటి ఎమ్మెల్సీగా ఉండి 2013 లో తాను రాసిన లెటర్ ద్వారా ఈ ఆసుపత్రి నూతన భవనం మంజూరైనట్లు చెప్పుకోవడం ప్రేమ్ సాగర్ రావు మోసపూరిత తనానికి నిదర్శనమన్నారు. మా హయాంలో ఆరోగ్యశాఖ మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా రూ. 8 కోట్లపై చిలుకు నిధులతో నిర్మిస్తే ఇప్పుడు చివరి దశలో ఓపెనింగ్ చేసి సొమ్ముకరిది సోకొకరిదనే ప్రవర్తన ప్రేమ్ సాగర్ రావులో కనిపిస్తుందని వ్యంగాస్త్రాలు సంధించారు. జిల్లా అధికారులు కూడా మా ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన ఆసుపత్రి శిలాఫలకంను ఏ నిబంధనల మేరకు తొలగించారో తెలిపాలని, వెంటనే మా శిలాఫలకంను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు హద్దులు దాటితే చూస్తూ ఊరుకోమన్నారు. నిజంగా ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఇంటిగ్రెటెడ్ మార్కెట్ ను ఎందుకు ప్రారంభించడం లేదో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యాపారాలు చేసుకునే వారికి ప్రారంభోత్సవం అయితే దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు గాని వ్యాపారులు ఇక్కడికి రావడం లేదని కుంటి సాకులతో తప్పించు కోవడం కాంగ్రెస్ నాయకులు వ్యాపారులను మోసం చేయడ మేనన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి లేదని కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం వింతగా ఉందన్నారు. ఒకవైపు మీడియాలో ఆధారాలతో కథనాలు వస్తుంటే కాంగ్రెస్ వాళ్ళు కల్లబొల్లి మాటలు చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని విరుచు కుపడ్డారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెప్పేవి అన్ని అబద్ధాలు అని మా ప్రభుత్వ హయాంలో చేసుకున్న పనులను తన ఖాతాలో వేసుకోవడం ఎంతవరకు న్యాయమో ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య మాట్లాడు తూ మా పనులకు గుర్తింపు రాకుండా చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పని చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన మేము చేసిన మంచి పనులు ప్రజల గుండెల్లో లేకుండా పోతాయా? అని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. ఇకనైనా ఇంటిగ్రెటెడ్ మార్కెట్ ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రిలోని పలు వార్డ్ లను పరిశీలించి రోగులకు అందుతున్న సౌకర్యాల గురించి వాకబు చేశారు. ఆసుపత్రిలో సరిపడినంత వైద్య సిబ్బంది లేరని జిల్లా కలెక్టర్ ను వీలైనంత త్వరలో సరిపడ సిబ్బందిని నియమించేలా కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్ లు తిప్పని లింగయ్య,కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీ ఆర్ ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, సర్పంచ్ లు గోళ్ల రవీందర్, సురేష్, పురుషోత్తం, సుధాకర్, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్, మెట్టు కళ్యాణి రాజు, మండల యూత్ అధ్యక్షులు అంకతి గంగాధర్,ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ చాంద్, నాయకులు బత్తుల సత్తయ్య, అన్వర్,రామూర్తి, వెంకటేష్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల చేయూత పింఛన్ దారుల కమిటీల ఏర్పాటు



**నేటి సాక్షి, బెజ్జంకి:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్. బి స్టేడియం లో జరగబోయే వికలాంగుల – చేయూత ఆసరా పింఛన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయడం లక్ష్యంగా మండలంలో కమిటీ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బెజ్జంకి మండలంలోని పెర్కబండ గ్రామంలో గ్రామపంచాయతీ అవరణలో వికలాంగుల – చేయూత ఆసరా పింఛన్ దారుల కమిటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ, విహెచ్పిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంపెల్లి సుమన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి చింత కింది పర్శరాములు, అధ్యక్షుడు వద్లూరి పర్శరాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ఇప్పటి దాకా అమలు చేయకపోవడంపై మహాగర్జన సభ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పింఛన్ దారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పెర్కబండ వీహెచ్పీఎస్ అధ్యక్షుడు గా కొంపెల్లి చంద్రయ్య, సిఐఎఫ్ఎస్ అధ్యక్షురాలుగా కొడముంజ కొమురవ్వ ఇతర విభాగాల పదవులకూ నాయకుల ఎంపిక గ్రామ ప్రజలసమక్షంలో పూర్తయినట్టు తెలిపారు

## పర్దిపూర్ గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే ఆల



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 23 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధి చిన్నచింతకుంట మండలం పర్దిపూర్ గ్రామంలో బుధవారం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నర్శిములు కూతురు వివాహం ఇటీవలే జరిగిన సందర్భంగా నర్శిములు ఇంటిని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భిక్షపతి –రి కుమారుడి డోలరోహన కార్యక్రమంలో కూడా మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం పర్దిపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బాల్ రాజ్ గారి కూతురు జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బిక్కి మైబు గారి నూతన గృహప్రవేశం ఇటీవలే జరిగింది. వారి ఇంటిని కూడా మాజీ ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య జన్మదిన వేడుకలు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలో బుధవారం సినీ నటుడు సూర్య జన్మదిన వేడుకలను సూర్య ఫ్యాన్స్ అసోసియేషన్ అభిమాని రాయించు నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్య అన్నయ్య జన్మదిన వేడుకల సందర్భంగా మా వంతుగా రక్తదాన శిబిరం ఏర్పరిచి, 10 మంది యువకులు రక్తాన్ని అందించినట్లు తెలిపారు. ఒక ప్రాణాన్ని నిలబెట్టాలి అంటే రక్తం ఎంతో అవసరని, సరైన సమయంలో రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సూర్య అన్నయ్య జన్మదిన సందర్భంగా మా వంతుగా రక్తాన్ని జ్యోతి హాస్పటల్ నిల్వ కేంద్రానికి డొనేట్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగం శ్రీధర్, లింగరాజు, శివ, సూరి, అరవింద్, సూర్య, నరేష్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## చక్రధర్ సిద్ధాంతి తండ్రి మృతికి సంతాపం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర అవార్డు గ్రహీత చక్రధర్ సిద్ధాంతి తండ్రి మంగళవారం మృతి చెందారు మృతికి సంతాపం తెలుపుతూ తిరుపతి నుంచి 50 మంది కళాకారులు, తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాలనుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా వారి స్వగ్రామం గొడుగుచింత గ్రామానికి వెళ్లి చక్రధర్ తండ్రి పార్థివదేహానికి నివాళులు అర్పించారు ఆ భగవంతుడు చక్రధర్ సిద్ధాంతి కి మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు వారితోపాటు వైఎస్ఆర్సిపి వైద్య విభాగ జీడీ నెల్లూరు నియోజకవర్గం అధ్యక్షులు డాక్టర్ కె.వి ప్రకాష్, ఆర్.టి.ఐ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్ కొత్తపల్లి జాకబ్ , ఏకాంబరం, నారగంటి, భాస్కర్ పొరకపల్లి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి



**నేటి సాక్షి ఉప్పల్ జులై 23 :** విద్య రంగా సమస్యలు పరిష్కరించాలని సెక్రటేరియట్ ముట్టిడీలో బాగంగా పి డి ఎస్ యు రంగా రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల అధ్యక్షులు మందుల సైదులు ను అక్రమంగా అరెస్ట్ చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. డిమాండ్స్, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి,విద్యాశాఖకు మంత్రి నియమించాలి ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పించారు, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు హెచ్చరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
20
గురువారం
24 జూలై 2025

# ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పర్చూరు ప్రజలు

- ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి
- రెండు దేవాలయాల పునర్నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు మంజూరు



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల జిల్లా)(పర్చూరు)జూలై23 :** పర్చూరు నియోజకవర్గంలో చిన్నగంజాం సీతారామస్వామి ఆలయం, ఇంకొల్లు మండలం గంగవరం భీమేశ్వరాలయం పునర్ని ర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 2 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఎండోమెంట్ కమిషనర్ కామన్ గుడ్ ఫండ్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూర య్యాయి. దీంతో చిన్నగంజాం మండల నాయకులు ఎమ్మెల్యే ఏలూరి ని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులు పర్చూరు నియోజకవర్గంలో ఉన్న చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు రూ. 2,00,00,000 అంచనాలు రూపొందిస్తూ ప్రభుత్వానికి పంపారు.దీంతో ప్రభుత్వం సిజిఎఫ్ ఫండ్ కింద రూ. 1,33,33,000 మంజూరు చేసింది. అలాగే ఇంకోలు మండలం గంగవరం గ్రామంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణ పనుల రూ. 1,00,00,000 అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపగా రూ. 66,67,000 ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయం మోటమర్రి రామ సుబ్బా రావు ను ఆలయానికి సింగిల్ ట్రస్టీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కమిటీ దేవాలయాలు వారు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని కలిసి ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

# భవిష్యత్తు తరాల హక్కుల కోసం పోరాడాలి

- 42 మందితో బిసిలతో, 42 శాతం వాటా సాధించేందుకు రిజర్వేషన్ డే రోజున దీక్ష
- తాడిశెట్టి క్రాంతికుమార్ తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్
- గొల్లపల్లి వీరస్వామి తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కో కన్వీనర్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన రోజు జూలై 26 1902 లో తొలిసారిగా బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పిస్తూ 50 శాతం రిజర్వేషన్ అమలు చేసిన గొప్ప నేత ఛత్రపతి సాహూ మహారాజ్ ఆయన తాత ఛత్రపతి శివాజీ మహారాజ్ తాత పౌరుషాన్ని, జ్ఞానాన్ని వారసత్వంగా పొంది, భారత మూలవాసుల హక్కుల కోసం పోరాటం చేసిన నిజమైన యోధుడిగా చరిత్రలో నిలిచారు. సాహూ మహారాజ్ స్ఫూర్తితోనే, బీసీలు కూడా తమ న్యాయమైన హక్కులను సాధించేందుకు పోరాటం చేయాల్సిన అవసరమ ఉంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ప్రకటించడం అభినందనీయమైన విషయమే కానీ, అది కేవలం మాటల్లో మిగలకుండా రాజ్యాంగ బద్ధంగా అమలోకి తీసుకు రావాలని డిమాండ్ చేస్తూ జూలై 26, రిజర్వేషన్ డే సందర్భంగా, 42 మంది బీసీ ప్రతినిధులతో, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దీక్ష తెలంగాణ బీసీ మహాసేన ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పార్క్ (ఏకశిల పార్క్) వద్ద జూలై 26న నిర్వహిస్తున్నాం."చెబితే కాదు, తెలిస్తే రావాలి. నీకోసం, నాకోసం ఆరాటం కాదు ၊ భవిష్యత్తు తరాల హక్కుల కోసం పోరాడాలి."బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం అందాలని, 42 శాతం రిజర్వేషన్‌ను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసే వరకు ఈ పోరాటం ఆగదని బీసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ ముదిరాజ్, నలుబాల రవి కుమార్, జూకంటి రవీందర్, నారాయణగిరి రాజు, పెద్దోజు వెంకటాచారి, తాటికొండ సద్గుణ, కర్రే చంద్రశేఖర్, నలుబోల అమరేందర్, గణేష్, అనిశెట్టి సాయి తేజ, నలుబోల సంజయ్ కుమార్, రాపోలు అశోక్, ఉదయ్ సాయి, మహేష్, కంజుల స్వప్న రాణి, మాధవి, స్వాతి,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తులపై ప్రశ్నించిన ఎంపీ కడియం

- ప్రభుత్వ - ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్రం విధానం పై లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్న..?



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత కోరుతూ లోక్ సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ బొగ్గు విక్రయ విధానాలను వివరించిన కేంద్ర మంత్రి, సంస్థ అనుసరిస్తున్న విధానాలు పార దర్శకతను పెంపొందించడమే కాకుండా, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి దోహద పడుతున్నాయని తెలిపారు. శక్తి విధానం (2017, 2025 లో నవీకరణ), నాన్-రెగ్యులేటెడ్ సెక్టార్ లింకేజ్ వేలం విధానం (2016, 2020లో మార్పు), న్యూ కోల్ డిస్ట్రిబ్యూషన్ పాలసీ (2007, 2022 వరకు సవరింపు), బ్రిడ్జ్ లింకేజ్ పాలసీ (2016) వంటి కేంద్ర బొగ్గు శాఖ విధానాల ప్రకారం సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ తన బొగ్గు సరఫరాను నిర్వర్తిస్తోందని మంత్రి వివరించారు. ఈ విధానాల అమలుతో పారదర్శకత, సమాన అవకాశాలు, పరిశ్రమలకు మద్దతు, ఉపాధి అవకాశాల పెరుగుదల, అలాగే రాయల్టీ మరియు పన్నుల రూపంలో రాష్ట్రానికి భారీ ఆదాయం లభిస్తోందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 2025లో సవరించిన శక్తి విధానం ఆధారంగా పవర్ రంగానికి కొత్త బొగ్గు లింకేజీలు మంజూరు చేయడమవుతోందని ఆయన తెలిపారు. ఈ విధానాల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలకు స్థిరమైన బొగ్గు సరఫరా లభించడంతో పాటు పోటీతత్వ ధరల ద్వారా వ్యాపార వ్యయాలు తగ్గుతుండటంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# పంట పొలాలకు నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యేలు

- ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా రైతుల పంట పొలాలకు నీళ్లు విడుదల చేసిన ఎమ్మెల్యేలు శ్రీహరి, నాగరాజు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా సౌత్ కెనాల్ నుంచి పంట పొలాలకు స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తో కలిసి కొబ్బరి కాయ కొట్టి నీళ్లను విడుదల చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా వర్ధన్నపేట నియోజక వర్గ పరిధిలోని హసన్ పర్తి, ఐనవోలు వర్ధన్నపేట మండలాల పరిధిలో రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడం కోసం నేడు సౌత్ కెనాల్ గేట్లను ఎత్తి కాల్వల ద్వారా నీరు విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రైతులకు ఏక కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు రైతులకు రైతు భరోసా, ప్రమాద బీమా, కౌలు రైతులకు 12 వేల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. కొందరు నాయకులు రెండు నుంచి మూడు రోజుల్లో వస్తున్నాయని తెలుసుకొని రాజకీయ పబ్బం కట్టుకోవడం కోసం నీళ్లు రాకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తానని రైతులని మభ్య పెడుతూ పిచ్చి పిచ్చి కూతలు కూస్తున్నారు. రైతులెవ్వరు అధైర్య పడొద్దు. ' ఆన్ అండ్ ఆఫ్' పద్ధతిలో రైతులకు నీళ్లు వస్తాయని వర్షాలు సమృద్ధిగా పడితే నిరంతరం నీళ్లు వస్తూనే ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైట్ ఆల్టో బస్సు కు నిప్పు పెట్టిన దుండగులు



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ 23 :** మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో రోజువారి విధులలో భాగంగా రాత్రి ఆపి ఉంచిన బస్సును గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి నిప్పంటించారు. వివరాల్లోకి వెళితే మిర్యాలగూడ డిపోకు చెందిన టీజీ 05జడ్ 0047 నెంబరు గల పల్లె వెలుగు బస్సు కు గుర్తుతెలియని దుండగులు నిప్పంటించగా వెనుక భాగం పూర్తిగా దగ్ధమైంది వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. పోలీసులు మిర్యాలగూడ డిపో మేనేజర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నైట్ హాల్ట్ బస్సు గ్రామములో ఉంటుందని ఎప్పుడు కూడా ఇలా జరగలేదని దుండగులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలి

**స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ ని కలిసిన ఎమ్మెల్యేలు**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాకి స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ అండ్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, డివైఎస్ఓ అశోక్ కుమార్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ శ్యామ్ కుమార్, అథ్లెటిక్స్ సెక్రటరీ సారంగపాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు ఆరా తీసిన కలెక్టర్**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ :** హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పళ్ళు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన భోజనం బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికార్డ్స్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.